దేశరాజధాని ఢిల్లీలో ఈరోజు బంగారం ధర
తులం బంగారం (10 గ్రాములు)
1,32,200/- (22 క్యారెట్స్)
1,44,220/- (24 క్యారెట్స్)




# ప్రజా వాయిస్
PRAJA VOICE ఇది ప్రజల గొంతుక
/ PRAJA VOICE

సంపుటి: 02 | సంచిక: 18 | ఎడిటర్: మేనం శ్యామ్ | గురువారం 06-08-2026 | పేజీలు: 10


## సిరా చుక్క

ప్రశ్నించాల్సిన పత్రికలే
పాలకుల పాదాల దగ్గర వంగితే
ప్రజాస్వామ్యం అనాథ అవుతోంది .
నిజాన్ని ముద్రించాల్సిన పత్రికలే
నోట్ల కట్టలతోనిజాన్ని సమాధి చేస్తే...
ప్రతి హెడ్‌లైన్ ఒక అబద్ధానికి
పూలమాల అవుతుంది.
అవినీతిని ఎండగట్టాల్సిన అక్షరాలే
అవినీతి అధికారులకి అండగా నిలిస్తే,
నేరస్తుడి చేతిలో పత్రిక కూడా
ఒక ఆయుధమే అవుతోంది.
కాబట్టి నిజం రాయడానికి భయపడే అక్షరాలు...
అబద్ధాలను మోసే బానిసలే!
ప్రజల కోసం రాయని పత్రిక...
గోడకు అంటించిన రంగు కాగితాలే..!
గుర్తుంచుకోండి...అక్షరం అమ్ముడుపోతే..
వార్త చనిపోతుంది.
వార్త చనిపోతే.. ప్రశ్న చనిపోతుంది.
ప్రశ్న చనిపోతే.. ఏకంగా ప్రజాస్వామ్యమే
ఊపిరాడక ఉరి వేసుకుంటుంది.

– -కనకమామిడి సన్నీ ..



# ఖాకీ కొలువులకు కట్టుదిట్టం

- 7,437 పోలీస్ పోస్టుల భర్తీపై సీఎం రేవంత్ కఠిన నిఘా
- ప్రశ్నపత్రం నుంచి పరీక్ష కేంద్రం దాకా పకడ్బందీ భద్రత
- దళారులు నకిలీ వెబ్‌సైట్లు సోషల్ మీడియా మోసాలపై సైబర్ కన్ను
- కోచింగ్ సెంటర్ల కదలికలపైనా ప్రత్యేక పర్యవేక్షణ
- ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో ఉన్నతాధికారులతో సీఎం అత్యవసర సమీక్ష
- చిన్న పొరపాటుకూ తావివ్వొద్దు నియామకాల్లో పారదర్శకతే లక్ష్యమని స్పష్టం





**ప్రజా వాయిస్,హైదరాబాద్:** ఖాకీ కొలువుల భర్తీపై ప్రభుత్వం నిఘా బిగించింది. రాష్ట్రంలో చేపట్టనున్న 7,437 పోలీసు ఉద్యోగాల నియామక ప్రక్రియలో చిన్న పొరపాటుకూ తావివ్వకుండా, పూర్తి పారదర్శకతతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరిగే అవకాశముందన్న నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో పోలీసు, హోంశాఖ ఉన్నతాధికారులతో సీఎం అత్యవసర సమీక్ష నిర్వహించారు.

### ప్రశ్నపత్రంపై మూడంచెల కన్ను

నియామక పరీక్షల్లో అత్యంత కీలకమైన ప్రశ్నపత్రాల విషయంలో ఏమాత్రం అలసత్వం వద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల తయారీ నుంచి ముద్రణ, భద్రపరచడం, రవాణా, పరీక్ష కేంద్రాలకు చేర్చడం వరకు ప్రతి దశలో కట్టుదిట్టమైన భద్రత ఉండాలని సూచించారు. ఎక్కడా సమాచారం బయటకు పొక్కకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### పరీక్ష కేంద్రాల చుట్టూ భద్రతా వలయం

పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని సీఎం సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, పరీక్షల్లో అక్రమాలకు ప్రయత్నించే ముఠాలపై ముందుగానే నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా ప్రతి అంశాన్ని పక్కాగా పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### కోచింగ్ సెంటర్లపైనా స్పెషల్ వాచ్

పోలీసు ఉద్యోగాలకు శిక్షణ ఇస్తున్న కోచింగ్ సెంటర్ల కార్యకలాపాలపైనా ప్రత్యేక నిఘా పెట్టాలని సీఎం ఆదేశించారు. అభ్యర్థులను తప్పుదోవ పట్టించడం, ప్రశ్నపత్రాలు ఇప్పిస్తామంటూ మోసాలకు పాల్పడటం, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసే వ్యక్తులు లేదా ముఠాల

మిగతా 2లో

# ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళన 60 లక్షల ఓట్లు ఔట్

- ఎస్ఐఆర్ సవరణతో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్యపై అధికారుల ప్రాథమిక అంచనా
- 40 లక్షల మంది నమోదైన చిరునామాల్లో కనిపించకపోవడంతో క్షేత్రస్థాయి పరిశీలనలో కీలక అంశాలు వెలుగులోకి
- మృతులు, డూప్లికేట్ నమోదులు, ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉన్న వారితో మరో 20 లక్షల పేర్లపై కత్తి
- తుది జాబితాపై రాజకీయ పార్టీల్లో ఉత్కంఠ
- ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశాలు



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ రాష్ట్ర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పరిశీలనలో భారీ సంఖ్యలో అనుమానాస్పద నమోదులు బయటపడుతున్నట్లు సమాచారం. అధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారం ప్రక్రియ పూర్తయ్యే నాటికి దాదాపు 60 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


### 40 లక్షల మంది చిరునామాల్లోనే లేరు

బూత్ స్థాయి అధికారులు నిర్వహించిన ఇంటింటి ధృవీకరణలో సుమారు 40 లక్షల మంది నమోదైన చిరునామాల్లో అందుబాటులో లేరని

మిగతా 2లో

# ఫోర్జరీతో ఫైర్ ఎన్‌వోసీలు 8 కాలేజీలపై క్రిమినల్ కేసులు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని నకిలీ చేసి ఇంటర్ బోర్డుకు సమర్పించిన ఫైర్ ఎన్‌వోసీలు
- ఫోర్జరీని గుర్తించిన హైడ్రా.. కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఫిర్యాదు
- లేక్ పోలీస్ స్టేషన్‌లో ఎనిమిది కాలేజీలపై కేసులు
- మరో 60 కాలేజీల ఎన్‌వోసీలపై స్క్రూటినీ
- విద్యాసంస్థల అనుమతుల వ్యవహారంలో భారీ అక్రమాలపై అధికారుల దృష్టి
- మరిన్ని కేసుల అవకాశాలు



2లో

# వైద్య విజ్ఞాన సంస్థ పేరు పెట్టడంపై రాజకీయ రగడ

- మొన్న మల్లన్న.. నేడు జనసేన..ప్రభుత్వ నిర్ణయంపై పెరుగుతున్న అభ్యంతరాలు
- సనత్‌నగర్ వైద్య విజ్ఞాన సంస్థకు మర్రి చెన్నారెడ్డి పేరు నిర్ణయంపై దుమారం
- కంజర్ల శంకర్ యాదవ్ లేదా పీజేఆర్ పేరు పెట్టాలని జనసేన విజ్ఞప్తి
- సామాజిక న్యాయం, స్థానిక గుర్తింపుపై కొత్త చర్చ
- ప్రభుత్వ నిర్ణయంతో రాజకీయ వేడి మరింత పెరిగింది





**ప్రజా వాయిస్,హైదరాబాద్:** సనత్‌నగర్ తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థకు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేరు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం రాజకీయ దుమారానికి దారితీసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై వరుసగా రాజకీయ పక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శలు చేయగా, తాజాగా తెలంగాణ జనసేన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం పంపి

మిగతా 2లో

# యాదాద్రి ట్రస్ట్ బోర్డుపై హైకోర్టు బ్రేక్

- జీవో నెం.392పై న్యాయస్థానం ప్రశ్నలు.. ప్రభుత్వం సహా చైర్మన్, సభ్యులకు నోటీసులు
- ట్రస్ట్ బోర్డులో ప్రజాప్రతినిధుల నియామకం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్న పిటిషనర్ల వాదన
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం.. యాదాద్రి పాలనపై కీలక మలుపు
- హైకోర్టు విచారణతో రాజకీయ, ఆధ్యాత్మిక వర్గాల్లో ఉత్కంఠ
- తుది తీర్పుపైనే అందరి దృష్టి

2లో



# ఢిల్లీ భేటీతో కమలం దూకుడు

- బండి,ఈటల కలయిక వెనుక కొత్త వ్యూహం
- బండి సంజయ్ నివాసంలో అగ్రనేతల లంచ్ భేటీ
- లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా హాజరు
- విభేదాలకు ఫుల్‌స్టాప్ దిశగా ఢిల్లీ పెద్దల వ్యూహం
- తెలంగాణ బీజేపీలో కొత్త ఊపు
- 2028 అధికార లక్ష్యంతో ఐక్యతకు అధిష్టానం స్పష్టమైన సంకేతాలు




**ప్రజా వాయిస్, న్యూఢిల్లీ:**తెలంగాణలో అధికారమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వంలోని విభేదాలకు ముగింపు పలికే దిశగా వేగంగా పావులు కదుపుతోంది. ఢిల్లీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాసంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్న లంచ్ సమావేశం తెలంగాణ రాజకీయాల్లోనే కాక బీజేపీ అంతర్గత వ్యవహారాల్లోనూ కొత్త చర్చకు తెరలేపింది. ఈ సమావేశంలో ఎంపీలు కే. లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### సయోధ్యకు ఢిల్లీ సిగ్నల్

సమావేశం అనంతరం బండి సంజయ్ సామాజిక మాధ్యమాల్లో ఫొటోలను పంచుకుంటూ మంచి సంభాషణలు ఎప్పుడూ కొత్త ఆలోచనలకు దారి తీస్తాయి అని వ్యాఖ్యానించారు. ఈ ఒక్క వ్యాఖ్యతోనే తెలంగాణ బీజేపీలో కొత్త రాజకీయ చర్చ మొదలైంది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ కాదని పార్టీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన సంకేతమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### విభేదాలకు ముగింపు దిశగా

కొంతకాలంగా బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు వరుసగా కలుసుకోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ.. అగ్రనేతల మధ్య సమన్వయం లేకుండా ముందుకు వెళ్లలేమనే

మిగతా 2లో

# తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ కన్ను రేవంత్ సర్కార్ మౌనమెందుకు.?

- ఏడు ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలన్న ఏపీ ప్రతిపాదన జీఆర్ఎంబీ అజెండాలోకి ఎలా వచ్చిందని హరీష్‌రావు ప్రశ్న
- 47 టీఎంసీల సమ్మక్క సాగర్ నీళ్లపై ప్రభుత్వం వెంటనే వైఖరి ప్రకటించాలని డిమాండ్
- తెలంగాణ హక్కుల విషయంలో రాజీ పడితే ప్రజలు సహించరని మాజీ మంత్రి హెచ్చరిక
- గత ప్రభుత్వం సాధించిన అనుమతులనే ప్రమాదంలోకి నెట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

2లో

# ఢిల్లీలో వరుస భేటీలు సాగునీటి ప్రాజెక్టులపై సీఎం ఫుల్ ఫోకస్

- తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు 152 మీటర్లకు పెంపునకు మహారాష్ట్రను ఒప్పించాలని జల్‌శక్తి మంత్రికి సీఎం రేవంత్ విజ్ఞప్తి
- పాలమూరు,రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన సీఎం
- తెలంగాణ,మహారాష్ట్ర అధికారులతో సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ



**ప్రజా వాయిస్,న్యూఢిల్లీ:** తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు సాధించడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీలో దూకుడు పెంచారు. ఒకే రోజు ఇద్దరు కీలక కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రానికి అత్యంత కీలకమైన ప్రాజెక్టుల పెండింగ్ అంశాలను ప్రస్తావించారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపుతో పాటు పాలమూరు,రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మసాగర్, డిండి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు.

### 152 మీటర్ లైతేనే గ్రావిటీతో నీరు

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీని ప్రస్తుతం ప్రతిపాదించిన 148 మీటర్లకు బదులుగా 150 నుంచి 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే గ్రావిటీ ద్వారా నీటి సరఫరా సాధ్యమవుతుందని సీఎం కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించారు. దీంతో పంపింగ్ అవసరం తగ్గి విద్యుత్ వ్యయం భారీగా ఆదా అవుతుందని చెప్పారు.సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనం ప్రకారం 148, 152 మీటర్ల ఎత్తుల్లో ముంపు ప్రభావంలో పెద్దగా తేడా లేదని కూడా వివరించారు.



సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో తెలంగాణ,మహారాష్ట్ర చర్చలు

తుమ్మిడిహెట్టి అంశంపై త్వరలోనే తెలంగాణ, మహారాష్ట్ర అధికారులతో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ సమావేశం తర్వాత బ్యారేజీ ఎత్తు పెంపు అంశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

### నాలుగు ప్రాజెక్టులకు క్లియరెన్స్ కోరిన సీఎం

అనంతరం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో సమావేశమైన సీఎం... పాలమూరు–రంగారెడ్డి, గౌరవెల్లి, సీతమ్మ సాగర్, డిండి ప్రాజెక్టులకు పెండింగ్‌లో ఉన్న పర్యావరణ అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టులపై వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ అనుమతుల జాప్యంతో పనులు నిలిచిపోయాయని, వ్యయం రోజురోజుకూ పెరుగుతోందని వివరించారు.

### సుప్రీంకోర్టు తీర్పు తర్వాత కేంద్రంపై ఒత్తిడి

సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన సానుకూల తీర్పు నేపథ్యంలో ఇక ఆలస్యం చేయకుండా అన్ని పర్యావరణ అనుమతులను మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు సమావేశాల్లోనూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు ఎంపీలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఢిల్లీ పర్యటనతో తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల పెండింగ్ అంశాల పరిష్కారంపై ఆశలు పెరిగాయి

# యాదాద్రి ట్రస్ట్ బోర్డుపై హైకోర్టు బ్రేక్

**ప్రజా వాయిస్,యాదాద్రి భువనగిరి:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఇప్పుడు న్యాయస్థానం ముందుకు చేరింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.392పై తెలంగాణ హైకోర్టు స్పందించడంతో ట్రస్ట్ బోర్డు చుట్టూ నెలకొన్న వివాదం మరింత వేడెక్కింది. ప్రభుత్వం, ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు సహా సంబంధిత అధికారులందరికీ నోటీసులు జారీ చేయడం ఈ వ్యవహారానికి కొత్త మలుపు తీసుకొచ్చింది. నాగిళ్ల శ్రీనివాస్, వ్యవస్థాపక ట్రస్టీ భాస్కరయాని నరసింహమూర్తి దాఖలు చేసిన పిటిషన్‌లో ట్రస్ట్ బోర్డులో ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేవాలయాల పరిపాలన రాజకీయాలకు అతీతంగా ఉండాలనే రాజ్యాంగ ఉద్దేశాన్ని ప్రభుత్వం విస్మరించిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ట్రస్ట్ బోర్డు ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ, యాదాద్రి ఆలయ ఈవో, ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు, జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రధాన అర్చకులకు నోటీసులు జారీ చేసింది.

### ప్రభుత్వ నిర్ణయానికి హైకోర్టు స్టాప్ అండ్ ఎక్స్‌ప్లెయిన్

యాదాద్రి ట్రస్ట్ బోర్డు ఏర్పాటుపై నేరుగా హైకోర్టు



జోక్యం చేసుకోవడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లోనూ, ఆధ్యాత్మిక వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్టబద్ధమేనా ట్రస్ట్ బోర్డు కూర్పు రాజ్యాంగ నిబంధనలకు అనుగుణమేనా? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### తీర్పుపైనే అందరి దృష్టి

యాదాద్రి దేవస్థానం పాలనకు సంబంధించిన ఈ కేసు సాధారణ న్యాయపరమైన వివాదం మాత్రమే కాదు. దేవాలయాల ట్రస్ట్ బోర్డుల ఏర్పాటు, రాజకీయ ప్రతినిధుల పాత్ర, ప్రభుత్వ అధికారాల పరిమితిపై కూడా ఈ కేసు ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు. హైకోర్టు తుది తీర్పు యాదాద్రి ట్రస్ట్ బోర్డు భవిష్యత్తుతో పాటు రాష్ట్రంలోని ఇతర దేవాలయాల ట్రస్ట్ బోర్డుల ఏర్పాటుపైనా మార్గదర్శకంగా నిలిచే అవకాశముండటంతో ఈ వ్యవహారంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఖాకీ కొలువులకు కట్టుదిట్టం

మొదటి పేజీ తరువాయి

కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించాలని సూచించారు.

### దళారుల ఆట కట్టించండి

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసే దళారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం స్పష్టం చేశారు. నియామకాల పేరుతో డబ్బులు వసూలు చేసినా, ఉద్యోగం ఇప్పిస్తామంటూ ప్రలోభాలకు గురిచేసినా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు కూడా ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.

### నకిలీ వెబ్‌సైట్లపై సైబర్ వేట

పోలీసు నియామకాల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి అభ్యర్థులను మోసం చేసే అవకాశాలపై సైబర్ క్రైమ్ విభాగం ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. తప్పుడు సమాచారం, దుష్ప్రచారం వ్యాప్తి చేసే ఖాతాలను ఎప్పటికప్పుడు గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. నియామక పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాలు పూర్తిస్థాయి అప్రమత్తతతో ఉండాలని స్పష్టం చేశారు.

### పారదర్శకతే లక్ష్యం

వేలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తుతో ముడిపడిన నియామక ప్రక్రియ కావడంతో ఎక్కడా అనుమానాలకు ఆస్కారం ఉండకూడదని సీఎం పేర్కొన్నారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు దక్కుతాయన్న నమ్మకాన్ని అభ్యర్థుల్లో కలిగించేలా మొత్తం ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.సమీక్షలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శిఖా గోయల్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వి.వి.శ్రీనివాసరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ భేటీతో కమలం దూకుడు

మొదటి పేజీ తరువాయి

నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందుకే విభేదాలకు తెరదించి అందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం.

### హైదరాబాద్ నుంచి ఢిల్లీ వరకు

ఇప్పటికే రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి అభయ్ పాటిల్ చొరవతో హైదరాబాద్‌లో బండి,ఈటల మధ్య సయోధ్య సమావేశం జరిగింది. ఆ భేటీ తర్వాత ఇద్దరు నేతలు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకోవడం చర్చనీయాంశమైంది. ఇప్పుడు నెల రోజుల వ్యవధిలోనే ఢిల్లీలో మరోసారి సమావేశం కావడం సమన్వయ ప్రక్రియ మరింత బలపడుతోందనే సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

### 2028 లక్ష్యంగా కమలం కసరత్తు

రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే జాతీయ నాయకత్వం ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం వ్యక్తిగత విభేదాలను పక్కనబెట్టి సమష్టి నాయకత్వంతో ముందుకు సాగాలనే స్పష్టమైన సందేశాన్ని రాష్ట్ర అగ్రనేతలకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఢిల్లీ వేదికగా జరిగిన తాజా భేటీ.. తెలంగాణ బీజేపీలో కొత్త సమీకరణాలకు నాంది పలికిందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.

# ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళన 60 లక్షల ఓట్లు ఔట్

మొదటి పేజీ తరువాయి

గుర్తించినట్లు సమాచారం. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం, చిరునామా మార్పులు నమోదు చేయకపోవడం, విదేశాలు లేదా ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉండడం వంటి కారణాలు ఇందుకు దారితీసినట్లు అధికారులు భావిస్తున్నారు.

### డూప్లికేట్లు, మృతుల పేర్లపై వడపోత

ఇప్పటికే గుర్తించిన వివరాలకు తోడు మరణించిన ఓటర్లు, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఓటు హక్కు కలిగిన వారు, రెండు లేదా మూడు చోట్ల పేర్లు నమోదైన డూప్లికేట్ ఓటర్లు కలిపి మరో 20 లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే తుది జాబితాను విడుదల చేయనున్నారు.

### రాజకీయ పార్టీల్లో పెరుగుతున్న టెన్షన్

ఓటర్ల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తుండటంతో రాజకీయ పార్టీల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తుది జాబితా ఎన్నికల సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశముండటంతో ప్రతి పార్టీ ఎస్ఐఆర్ ప్రక్రియను నిశితంగా గమనిస్తోంది. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లనే తొలగించాలని అన్ని రాజకీయ పక్షాలు ఎన్నికల అధికారులను కోరుతున్నాయి.

# వైద్య విజ్ఞాన సంస్థ పేరు పెట్టడంపై రాజకీయ రగడ

మొదటి పేజీ తరువాయి

ప్రత్యామ్నాయ పేర్లను సూచించింది.

### పేరులోనూ సామాజిక సమతుల్యత ఉండాలన్న జనసేన

ప్రభుత్వ సంస్థలకు పేర్లు పెట్టడం కేవలం పరిపాలనా నిర్ణయం కాదని, అది చరిత్రను, ప్రజాసేవను, సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే అంశమని జనసేన పేర్కొంది. సనత్‌నగర్ వైద్య విజ్ఞాన సంస్థకు బీసీ నేత కంజర్ల శంకర్ యాదవ్ పేరు పెట్టాలని, అది సాధ్యం కాకపోతే ప్రజానేత పీజేఆర్ పేరు ఖరారు చేయాలని ముఖ్యమంత్రికి పంపిన వినతిపత్రంలో కోరింది. తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత గుర్తింపు దక్కాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేసింది.

### మల్లన్న ఘాటు విమర్శలు

ఇప్పటికే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థలు, ప్రాజెక్టులు, వంతెనలు, ఎత్తిపోతల పథకాలకు ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకుల పేర్లు పెడుతున్నారని ఆరోపించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.

### పేరు వివాదం చుట్టూ రాజకీయ వేడి

ఒక ప్రభుత్వ వైద్య సంస్థకు పేరు పెట్టిన నిర్ణయం ఇప్పుడు రాజకీయ విమర్శలు, సామాజిక న్యాయం, ప్రాంతీయ గుర్తింపు వంటి అంశాల చుట్టూ చర్చకు దారితీసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించే వర్గాలు ఒకవైపు ఉండగా, అన్ని వర్గాలకు సమాన గుర్తింపు కల్పించేలా పేర్లు నిర్ణయించాలని మరోవైపు డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీంతో సనత్‌నగర్ వైద్య విజ్ఞాన సంస్థ పేరు వివాదం రానున్న రోజుల్లో మరింత రాజకీయ వేడిని రాజేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ కన్ను రేవంత్ సర్కార్ మౌనమెందుకు.?

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన సాగునీటి ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నది నిర్వహణ బోర్డు (జీఆర్ఎంబీ) అజెండాలో ప్రతిపాదించడం రాష్ట్ర ప్రయోజనాలపై ప్రత్యక్ష దాడేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. కాళేశ్వరం, సీతారామతో పాటు మొత్తం ఏడు ప్రాజెక్టులకు లభించిన అనుమతులను రద్దు చేయాలన్న ఏపీ వైఖరిపై తెలంగాణ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.

### అజెండాలోకి ఎలా వచ్చింది..?

జీఆర్ఎంబీలో తెలంగాణకు చెందిన ఇంజనీర్లు ఉన్నప్పటికీ ఇంత కీలకమైన అంశం అజెండాలోకి ఎలా వచ్చిందని హరీష్‌రావు నిలదీశారు. అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదా లేక తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి సాధించలేకపోయిందని, గత ప్రభుత్వం సాధించిన అనుమతులనే ఇప్పుడు ప్రమాదంలోకి నెట్టిందని విమర్శించారు.

### 47 టీఎంసీలపై స్పష్టత ఇవ్వాలి

సమ్మక్క సాగర్‌కు కేటాయించిన 47 టీఎంసీల నీటి విషయంలో ప్రభుత్వం వెంటనే తన వైఖరిని ప్రకటించాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. కర్ణాటకలో జరిగిన సమావేశాల తర్వాత ఈ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం రాజీకి సిద్ధమైందనే వార్తలు వస్తున్నాయని, వాటిపై వెంటనే వివరణ ఇవ్వాలని కోరారు. ఆ 47 టీఎంసీలకు అవసరమైన అనుమతులను బీఆర్ఎస్ ప్రభుత్వమే సాధించిందని, ఇప్పుడు వాటిని



ఎలా వదులుకుంటారని ప్రశ్నించారు.

### తెలంగాణ హక్కులపై రాజీకి తావులేదు

ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియోజకవర్గానికే సమ్మక్క సాగర్ నీళ్లు ఉపయోగపడతాయని గుర్తు చేసిన హరీష్‌రావు, తెలంగాణకు అన్యాయం జరిగితే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఉద్యమాలతో సాధించుకున్న నీటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రాజెక్టుల విషయంలో ఏ మాత్రం రాజీకి తావులేదని స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే తీవ్ర ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# థర్మల్‌లో కాంట్రాక్ట్ దోపిడీ

- అనుకూల కాంట్రాక్టర్లకు లబ్ధి కోసం భారీ పనులను వందల టెండర్లుగా చీల్చివేత
- పనిలేకున్నా కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు.. కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా
- O&M వ్యయానికి రూ.469 కోట్ల అదనపు భారం.. డిస్కంలపై పెరిగిన ఒత్తిడి
- చివరకు విద్యుత్ బిల్లుల రూపంలో వినియోగదారుల జేబుకే చిల్లు



**ప్రజా వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కాంట్రాక్టుల పేరుతో జరుగుతున్న భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. అనుకూల కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేందుకు భారీ పనులను ఉద్దేశపూర్వకంగా వందలాది చిన్న కాంట్రాక్టులుగా విభజించి అప్పగిస్తున్నట్లు ఉన్నతాధికారుల తనిఖీల్లో వెల్లడైంది. అవసరం లేకున్నా కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించి, పనులు లేకపోయినా జీతాలు చెల్లిస్తున్న వ్యవహారం కూడా వెలుగులోకి రావడంతో జెన్‌కోలో నిర్వహణ తీరుపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### పెద్ద పనులకు కత్తెర.. కాంట్రాక్టర్లకు పండగ

బయ్యారంలోని భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోనే 400కు పైగా చిన్న కాంట్రాక్టులు కొనసాగుతున్నట్లు తనిఖీల్లో తేలింది. భారీ పనులను చిన్న చిన్న టెండర్లుగా విభజించడం ద్వారా సాధారణ టెండర్ ప్రక్రియను బలహీనపరచి, ఎంపిక చేసిన కాంట్రాక్టర్లకు వరుసగా పనులు అప్పగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇదే తరహా విధానం ఇతర థర్మల్ కేంద్రాల్లోనూ అమలవుతున్నట్లు సమాచారం.

### పనిలేకున్నా జీతాలు ప్రజాధనానికి గండి

అవసరం లేకపోయినా కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించడం, వారికి అప్పగించే పని లేకున్నా నెలనెలా వేతనాలు చెల్లించడం తనిఖీల్లో బయటపడిన మరో కీలక అంశం. నిర్వహణ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నప్పటికీ, ఆ ఖర్చుకు తగిన ఫలితం కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### రూ.469 కోట్ల అదనపు భారం ఎలా వచ్చింది.?

థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్వహణకు రూ. 2,068.70 కోట్లు సరిపోతాయని విద్యుత్ నియంత్రణ మండలి (ERC) ఆమోదించినా, జెన్‌కో అదనంగా రూ.890.44 కోట్లు కోరింది. విచారణ అనంతరం రూ.469 కోట్ల పెంపునకు అనుమతి లభించడంతో మొత్తం O&M వ్యయం రూ.2,537.77 కోట్లకు చేరింది. ఈ పెంపు వెనుక అనవసర వ్యయాలే ప్రధాన కారణమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### చివరకు ప్రజల జేబుకే చిల్లు

O&M వ్యయం పెరగడంతో డిస్కంలు ఒక్కో యూనిట్ విద్యుత్‌పై అదనంగా 0.46 పైసలు చెల్లించాల్సి వస్తోంది. ఈ అదనపు భారాన్ని చివరకు విద్యుత్ బిల్లుల రూపంలో ప్రజలే భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. థర్మల్ కేంద్రాల్లో జరుగుతున్న కాంట్రాక్టు వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ రంగ నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

# ఫోర్జరీతో ఫైర్ ఎన్‌వోసీలు 8 కాలేజీలపై క్రిమినల్ కేసులు

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** ప్రైవేట్ జూనియర్ కాలేజీ ఫైర్ ఎన్‌వోసీల వ్యవహారంలో సంచలన అక్రమం వెలుగులోకి వచ్చింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫైర్ ఎన్‌వోసీలను ఇంటర్ బోర్డుకు సమర్పించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన హైడ్రా అధికారులు ఎనిమిది ప్రైవేట్ జూనియర్ కాలేజీలపై క్రిమినల్ చర్యలు ప్రారంభించారు.

### నకిలీ సంతకాలతో అనుమతులు


సంతకం ఫోర్జరీ జరిగినట్లు నిర్ధారించిన హైడ్రా అధికారులు సంబంధిత కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లోని లేక్ పోలీస్ స్టేషన్‌లో ఎనిమిది కాలేజీలపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

### ఎనిమిది కాలేజీలపై కేసులు

కేసులు నమోదైన కాలేజీల్లో బర్కత్‌పురలోని హైందవి జూనియర్ కాలేజీ, ఎస్ఆర్ నగర్‌లోని రెసోనెన్స్ జూనియర్ కాలేజీ, మెహిదీపట్నంలోని ప్రియాంక జూనియర్ కాలేజీ, విద్యానగర్‌లోని మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ,చంద్రాయణగుట్టలోని శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, చిక్కడపల్లిలోని న్యూ ఎరా జూనియర్ కాలేజీ, శివరాంపల్లిలోని షాహీన్ జూనియర్ కాలేజీ, తెల్లాపూర్‌లోని వశిష్ట జూనియర్ కాలేజీ ఉన్నాయి.

### మరో 60 కాలేజీలపై అధికారుల నజర్

ఈ వ్యవహారాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించిన


HYDERABAD DISASTER RESPONSE AND ASSET PROTECTION AGENCY.
7th Floor, Buddha Bhavan, Ranigunj, Secunderabad - 500 003

No.126/COM/HYDRAA/DM/2026 Date: 04.07.2026

To
The Station House Officer,
Lake Police Station,
Hyderabad Police Commissionerate.

Sir,

Sub: HYDRAA – Disaster Management Wing – Complaint Regarding the Submission of Fake, Forged and Fraudulent Fire No Objection Certificates (Fire NOCs) by Certain Private Junior Colleges – Request for Registration of Criminal Case against the culprits and take up the investigation – Reg.

Ref: 1. G.O. Ms.No.99, Municipal Administration & Urban Development (GHMC.I) Department, Dated: 19.07.2024.
2. Application received from Gorlapally Suresh vide Inward no. 1030, O/o Commissioner, HYDRAA, Dated: 26.02.2026.
3. Lr. Rc. No.126/COM/HYDRAA/DM/2026, Dated:29-04-2026 of the Commissioner, HYDRAA.

*****

It is brought to your notice that, as per the powers delegated vide the 1st reference cited, HYDRAA is empowered to inspect and issue Fire No Objection Certificates (Fire NOCs) to Non-High-Rise Buildings, as entrusted by the Director General, Telangana Fire Disaster Response, Emergency and Civil Defence Department, under the provisions of the Telangana Fire Services Act, 1999, within the jurisdiction of the Telangana Core Urban Region (TCUR), comprising the limits of the Greater Hyderabad Municipal Corporation (GHMC), Cyberabad Municipal Corporation, and Malkajgiri Municipal Corporation. Accordingly, several junior college managements have been submitting applications to HYDRAA for obtaining valid Fire NOCs.

2. Vide 2nd reference, this office has received a complaint from Sri Gorlapally Suresh against Haindavi Junior College, Barkatpura, Hyderabad, alleging the submission and use of fake/fabricated Fire NOCs. After verification of available record in our office it is established that the submitted NOC is fake/fabricated. Further, it has come to the notice of this office that certain junior college managements within the TCUR jurisdiction have submitted fabricated, forged, and fake Fire NOCs, falsely claiming them to have been issued by HYDRAA and GHMC, to the District Intermediate Education Officers (DIEOs) for obtaining academic affiliations and operational permissions.

3. In this connection, vide reference 3rd cited, a letter was addressed to the Secretary, Telangana Board of Intermediate Education (TGBIE), Hyderabad with a request to share the Fire NOC copies submitted by the junior college managements for the academic years 2025-26 and 2026-27 to this office for verification of the genuineness of the said certificates. Consequent to this request, the District Intermediate Education Officers of Hyderabad, Rangareddy, Medchal-Malkajgiri and Sangareddy Districts forwarded a total number of 76 Fire NOCs to this office for verification of genuineness which are submitted by the different junior colleges. Upon verification of these 76 Fire NOCs with the records of this office, 07 Fire NOCs were confirmed to be entirely fake/forged and a letter was addressed to the concerned District Intermediate Education Officers with a request cancel the permission/affiliation of 07 Junior Colleges who have submitted fake/forged Fire NOCs.

అధికారులు మరో 60 ప్రైవేట్ జూనియర్ కాలేజీలు సమర్పించిన ఫైర్ ఎన్‌వోసీలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. స్క్రూటినీలో మరిన్ని ఫోర్జరీలు, అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ప్రైవేట్ కాలేజీల అనుమతుల ప్రక్రియపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది.

# టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలి

- అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాదిని శ్రీను, కొత్తకొండ సత్యం పిలుపు





**పటాన్ చెరు ప్రజావాయిస్**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పటాన్‌చెరు నియోజకవర్గ మహాసభను జర్నలిస్టులందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. పటాన్‌చెరులోని ఐబీ గెస్ట్ హౌజ్ (అతిథి గృహంలో) ఈ మహాసభను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, బాధ్యులు హాజరుకానున్నట్లు నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.

# కొమురం భీం ఆసిఫాబాద్ ప్రాణహిత-చేవెళ్ల నీటిపై నీలినీడలు



- ఎప్పటికి పూర్తవుతుందీ ప్రాజెక్టు ?

**ప్రజా వాయిస్, ఆసిఫాబాద్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల కల అయిన ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకం ఇప్పటికీ కాగితాలకే పరిమితమైంది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, సిర్పూర్, బెజ్జూరు తదితర మండలాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ, నిధుల మంజూరు, బ్యారేజీ నిర్మాణంపై స్పష్టత లేకపోవడంతో రైతుల ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.

### ప్రాజెక్టు నేపథ్యం

మహారాష్ట్ర సరిహద్దులోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నదిపై బ్యారేజీ నిర్మించి, గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును తొలుత రూపొందించారు. బ్యారేజీ నిర్మాణం తుది దశకు చేరుకున్న సమయంలో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టును ఆకస్మికంగా రద్దు చేసింది. బ్యారేజీ పూర్తయితే తుమ్మిడిహెట్టి నుంచి నెన్నెల మండలం మైలారం గ్రామం వరకు 71.5 కిలోమీటర్ల దూరం మోటార్ల అవసరం లేకుండానే నీరు ప్రవహించే వీలుంది.

### జిల్లాకు ఒరిగే ప్రయోజనాలు

ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్ జిల్లాలతో పాటు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందనుంది. కౌటాల మండలంలో ఒక్కటే 10 వేల ఎకరాలకు నీరు అందించే ప్రతిపాదన రూ.10 కోట్ల అంచనాతో సిద్ధంగా ఉంది. ఏళ్లుగా వర్షాధారంగా సాగు చేస్తున్న రైతులకు ఖాయిలీ సాగు దొరికే వీలుంది. తాగునీటి కొరత తీరడంతో పాటు, ప్రాంతంలో ఆర్థిక, వ్యవసాయాభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశించే అవకాశం ఉంది.

### ప్రభుత్వ నిర్లక్ష్యానికి కారణాలు

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతి, అంతర్రాష్ట్ర జల వివాదాల పరిష్కారం అవసరం. వాప్కోస్ సంస్థ గతంలో రూపొందించిన సర్వే ఫలితాలను పునఃపరిశీలించి, తుది డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘానికి సమర్పించే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ప్రత్యామ్నాయంగా తుమ్మిడిహెట్టి-సుందిళ్ల అనుసంధానం ద్వారా ప్రాజెక్టు వ్యయాన్ని 10 నుంచి 12 శాతం తగ్గించే యోచనలో ప్రభుత్వం ఉన్నా, క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. రెండేళ్లు గడిచినా ఒక్క తట్ట మట్టి కూడా తీయని పరిస్థితి నెలకొంది.



### నిలదీస్తున్న ప్రజాసంఘాలు

గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు రద్దు వెనుక జరిగిన అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నియమించిన కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చూపుతోందని ప్రశ్నిస్తున్నాయి.

### స్థానిక నేతల నిష్క్రియాత్మకత

జిల్లాలో పోడు భూముల హక్కులు, అటవీ సరిహద్దుల వివాదాలు, అసంపూర్తి ప్రాజెక్టులతో అడవిబిడ్డలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రాణహిత-చేవెళ్ల అంశంపై స్థానిక ప్రజాప్రతినిధులు అడపాదడపా ప్రకటనలు చేయడం తప్ప, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేలా సమన్వయ కృషి చేయడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో నిధుల మంజూరు, బ్యారేజీ నిర్మాణ పనులు ఏళ్ల తరబడి ఆలస్యమవుతూనే ఉన్నాయి.కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రైతుల భవితవ్యానికి కీలకమైన ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం, స్థానిక నేతలు సత్వరమే స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోతే, మరిన్ని సంవత్సరాలు ఎదురుచూపులు తప్పవన్న ఆందోళన రైతుల్లో నెలకొంది.

# స్టేషన్ ఘన్‌పూర్ మెగా లెదర్ పార్క్‌కు కేంద్రం వెంటనే ఆమోదించాలి

- ఉపాధి కల్పించే ప్రాజెక్ట్ ఆమోదాన్ని వేగవంతం చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి
- ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కలుగుతాయి
- రూల్-377 కింద లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య




**ప్రజా వాయిస్/స్టేషన్ ఘనపూర్** జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రతిపాదించిన మెగా లెదర్ పార్క్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదం తెలపాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కోరారు. బుధవారం లోక్‌సభలో రూల్-377 కింద ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ, తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన చాలా కాలంగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండడంతో ఉపాధి కల్పనకు దోహదపడే కీలక ప్రాజెక్టు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు.స్టేషన్ ఘన్‌పూర్‌లో ప్రభుత్వ గుర్తించిన 120 ఎకరాల్లో తెలంగాణ స్టేట్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ (టీఎస్ఎల్ఐపీసీఓ) ఆధ్వర్యంలో మెగా లెదర్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో లెదర్ పరిశ్రమకు అవసరమైన ముడి పదార్థాల లభ్యతతో పాటు ఎఫ్‌డీడీఐ, నిఫ్ట్, గిల్ట్ వంటి సంస్థల సహకారం కూడా అందుబాటులో ఉందని వివరించారు.ఈ ప్రాజెక్టు అమలైతే ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినప్పటికీ కేంద్రం నుంచి ఆమోదం రాకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగడం లేదన్నారు. ఉపాధి కల్పనకు దోహదపడే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలు, జౌళి శాఖను వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు.

# సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు

- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ
- ప్రత్యేక అభివృద్ధి నిధి ఎస్ డి ఎఫ్ ద్వారా పరిపాలనా అనుమతులు జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**ప్రజా వాయిస్.. వనపర్తి** జిల్లావనపర్తి జిల్లా కేంద్రంలో సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి రూ.20 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మంజూరయ్యాయి ఇటీవల రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార & ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వనపర్తి పర్యటనకు వచ్చిన సందర్భంగా, స్థానిక జర్నలిస్టులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యేసమక్షంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టులకు శాశ్వత వేదికగా నిలిచేలా సురవరం ప్రతాపరెడ్డి పేరుతో ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించాలని కోరారు.జర్నలిస్టుల విజ్ఞప్తికి వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రతిపాదనకు ఆమోదం తెలుపుతూ ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించారూ.ఈ మేరకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది.ఈ భవనం జర్నలిస్టుల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, వృత్తి అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంగా ఉపయోగపడటంతో పాటు ప్రజలకు, మీడియాకు మధ్య మరింత సమర్థవంతమైన సమాచార వేదికగా నిలువనుంది.ఈ సందర్భంగా జర్నలిస్టుల కోరికను వెంటనే మన్నించి, అడిగిందే పిడవుగా రూ.20 లక్షల నిధులు మంజూరు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే శ్రీ తూడి మేఘారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో పనిచేస్తోందని, మీడియా అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు.







# గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో జాప్యానికి తావివ్వొద్దు

### మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**జిన్నారం ప్రజావాయిస్** మండల పరిధిలోని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్ (ఏఈ) శివప్రసాద్‌తో ప్రత్యేక సమీక్ష నిర్వహించి నీటి సరఫరా పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పైప్‌లైన్లలో లీకేజీలు, మోటార్ల లోపాలు, ఇతర సాంకేతిక సమస్యలను గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి సరఫరా నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, ప్రతి గ్రామానికి నిర్ణీత సమయానికి నాణ్యమైన తాగునీరు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు రమేష్, కుమార్ గౌడ్, నాయకులు జయశంకర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం

- గడ్డి మందు స్ప్రేతో పాఠశాల పరిసరాల పరిశుభ్రత
- రేగులగూడెం ఉపసర్పంచ్ పాలరపు వెంకటస్వామి చొరవ
- పాములు, తేళ్ల బెడద నివారణకు ముందస్తు చర్యలు

**ప్రజా వాయిస్ మహాదేవపూర్ ప్రతినిధి** కాటారం మండలం, రేగులగూడెం: విద్యార్థులు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రేగులగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాలరపు వెంకటస్వామి ఆదర్శప్రాయమైన చర్య చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని గోపాల్పూర్ ప్రాథమిక పాఠశాలతో పాటు పాత అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో పిచ్చి మొక్కలు, దట్టమైన గడ్డి పెరగడంతో పాములు, తేళ్లు సంచరించే ప్రమాదం ఏర్పడింది.ఈ పరిస్థితిని గుర్తించిన ఉపసర్పంచ్ వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో గడ్డి మందు స్ప్రే చేయించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. దీంతో విద్యార్థులు, చిన్నారులకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు స్థానికులు పేర్కొన్నారు.ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో చిన్నారుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో చేపట్టిన ఈ చర్య స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధుల బాధ్యతాయుత వైఖరికి ఇది నిదర్శనమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు త్వరలోనే ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# ఇంకెన్ని ప్రాణాలు పోయాక నిద్రలేస్తారు సారు

- 15 ఏళ్లయినా మారని బోడం పహాడ్ మన్మరి అప్పరెడ్డిగూడ రోడ్డు గుంతల రూపురేఖలు
- నిత్యం ప్రమాదాలతో వాహనదారులకు నరకయాతన
- షాబాద్ మండలంలో అన్ని గ్రామాల రోడ్లకు నిధులు
- కానీ ఈ రహదారికి మాత్రం మొండిచెయ్యి
- వెంటనే అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్



(**ప్రజా వాయిస్ షాబాద్** )రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బోడంపహాడ్ మన్మరి అప్పరెడ్డిగూడ గ్రామ ప్రజలకు వాహనదారులకు రోడ్డు ప్రయాణం నరకప్రాయంగా మారింది గత 15 ఏళ్ల క్రితం వేసిన రోడ్ తీవ్రంగా దెబ్బతిని ప్రస్తుతం బాట పొడవునా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి పగటిపూట ఈ దారిన వెళ్లడమే కష్టంగా ఉంటే రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగి అనేకమంది ద్విచక్రవాహనదారులు యాక్సిడెంట్ అయ్యి ప్రాణాలు కోల్పోయినారు మరియు తీవ్ర గాయాల పాలవుతున్నారు షాబాద్ మండల వ్యాప్తంగా పలు గ్రామాలకు రోడ్డు మరమ్మతులు నూతన రహదారుల నిర్మాణం చేపడుతున్నప్పటికీ బోడంపహాడ్ గ్రామానికి వచ్చే రహదారిని మాత్రం పాలకులు అధికారులు పూర్తిగా విస్మరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారునిత్యం ప్రమాదాలు పటాపంచలవుతున్న హామీలు గ్రామంలో ఎవరైనా అనారోగ్యం పాలైనా గర్భిణులను ఆస్పత్రికి తరలించాలన్నా ఈ గుంతల రోడ్డుపై నరకయాతన అనుభవించాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓట్లు అడిగే సమయంలో పెద్ద పెద్ద హామీలు ఇచ్చే ప్రజాప్రతినిధులుగెలిచాక ఈ గ్రామ రహదారి వంక కనీసం కన్నెత్తి చూడకపోవడం ఘోరమని మండిపడుతున్నారు ఇప్పటికైనా రోడ్డు నిర్మాణానికి సంబంధిత అధికారులు ఎమ్మెల్యే మరియు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని బోదంపాడ్ గ్రామ ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# మొన్న అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

- మర్చిపోకముందేపాముకాటుకు యువతి మృతి
- ఇదేనా పరకాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన?
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు పరకాల ప్రజలే బలవుతున్నారు బీజేపీ

**ప్రజా వాయిస్ హన్మకొండ** /పరకాల పరకాల పట్టణంలోని న్యూ మున్సిపాలిటీ పరిధి బుడిగజంగాల కాలనీలో పాము కాటుకు 44 ఏళ్ల మహిళ మృతి చెందడం అత్యంత విషాదకరం. ఈ ఘటనను భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తోంది.మొన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందుబాటులో లేక గర్భిణి మహిళ అంబులెన్స్‌లో ప్రసవించాల్సి వచ్చింది. నిన్న పాము కాటుకు ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలు పరకాలలో వైద్య, పారిశుద్ధ్య వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి.కాలనీల్లో చెత్తాచెదారం, పొదలు, మురుగు సమస్యలు నెలకొన్నాయని ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది.పరకాల ఎమ్మెల్యే ఇప్పటికైనా నిద్రమత్తు వీడి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలి. వరుసగా జరుగుతున్న ఈ ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.కోట్లాది రూపాయలతో నిర్మించిన పరకాల నూతన 100 పడకల ఏరియా ఆసుపత్రిని ఇంకా ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని. వెంటనే ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో ప్రారంభించి, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, పాము కాటు బాధితులకు అవసరమైన యాంటీ-స్నేక్ వెనం మందులు, వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది.అలాగే మృతురాలి కుటుంబానికి తక్షణమే న్యాయమైన ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులకు అన్ని విధాలా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. పరకాల పట్టణంలోని అన్ని కాలనీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి, విషసర్పాల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి.ప్రజల ప్రాణాలను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ప్రచారాలపై చూపుతున్న శ్రద్ధను ప్రజల ఆరోగ్యం, భద్రతపై కూడా చూపాలని బీజేపీ పరకాల పట్టణ శాఖ హెచ్చరిస్తోంది.








## రోడ్డు నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్సై డి వెంకటేశ్వర్లు

**ప్రజా వాయిస్ వేములపల్లి** వాహనా దారులు రోడ్డు భద్రత నియమాలపై తగిన అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలకు గురికాకుండా ఉండవచ్చని వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో వాహనాదారులకు ఆయన రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడంతోపాటు సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు, మద్యం సేవించి మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తద్వారా ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితికి వెళ్లి తమ ప్రాణాలను పోగొట్టుకోవద్దని ఆయన సూచించారు ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తలకు హెల్మెట్ ధరించకపోవడం వల్లనే పలువురు మృత్యువాత పడుతున్నారని గుర్తించి ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదని అలా ఇచ్చినట్లయితే పిల్లలతో పాటు తల్లిదండ్రులపై సైతం కేసులను నమోదు చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం పల్లెల్లో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా వినియోగిస్తున్నారని తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. సైబర్ నేరాల పట్ల తగిన అవగాహన కలిగి ఉన్నట్లయితే ఆర్థికంగా నష్టపోకుండా ఉంటామని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, పుట్టల సందీప్ కుమార్, పెదపంగా సైదులు, దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వాహనాదారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్ఎంపీ ముసుగులో ఆరోగ్య దందా..?

- పేద రోగులను ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లకు రిఫర్ చేసి కమిషన్ల దందా సాగుతోందనే ఆరోపణలు
- చట్టబద్ధ అర్హతలు లేకుండానే అల్లోపతి వైద్యమా..?
- కాటారం సబ్‌డివిజన్‌లో కలకలం
- సమగ్ర విచారణకు పెరుగుతున్న డిమాండ్



**ప్రజా వాయిస్ మహాదేవపూర్ ప్రతినిధి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్‌డివిజన్‌లో కొందరు ఆర్ఎంపీల పేరిట వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తులపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామీణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, సాధారణ అనారోగ్య సమస్యలను సైతం ప్రాణాపాయంగా చిత్రీకరిస్తూ ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలకు పంపించి వేల రూపాయల భారం మోపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.సాధారణ జబ్బుకే పెద్ద భయం..!జ్వరం, దగ్గు, తలనొప్పి, కడుపునొప్పి వంటి సాధారణ సమస్యలతో వచ్చిన రోగులకు "పరిస్థితి విషమంగా ఉంది", "వెంటనే పెద్ద ఆసుపత్రికి వెళ్లాలి" అంటూ భయపెట్టి హనుమకొండలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడికి చేరిన తర్వాత వరుసగా రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, ఈసీజీ, స్కానింగ్‌లు, అల్ట్రాసౌండ్‌లు తదితర ఖరీదైన పరీక్షలు చేయించి వేల నుంచి పదివేల రూపాయల వరకు ఖర్చు చేయిస్తున్నారని బాధితులు వాపోతున్నారు.రోగి ఆరోగ్యమా... కమిషన్ లెక్కలా..?రోగులను నిర్దిష్ట ఆసుపత్రులు, ల్యాబ్‌లకు పంపినందుకు కొందరికి భారీ కమిషన్లు అందుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని సేవగా కాకుండా ఆదాయ వనరుగా మార్చేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో నిజానిజాలు తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు అంటున్నారు.చట్టం ఏమంటోంది..?ఆధునిక (అల్లోపతి) వైద్యం చేయాలంటే గుర్తింపు పొందిన వైద్య విద్య పూర్తి చేసి, సంబంధిత రాష్ట్ర వైద్య మండలిలో నమోదు తప్పనిసరి. కేవలం "ఆర్ఎంపీ" అనే పేరుతో లేదా ప్రైవేట్ సంఘాల ధ్రువపత్రాలతో అల్లోపతి వైద్యం చేసే హక్కు లభించదని వైద్య నిపుణులు చెబుతున్నారు. మందులు సూచించడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, సెలైన్‌లు ఎక్కించడం, తీవ్రమైన వ్యాధులపై చికిత్స అందించడం వంటి చర్యలు చట్టబద్ధ అర్హతలతోనే చేయాల్సి ఉంటుంది.పేదల జేబులు ఖాళీ... బాధ్యత ఎవరిది..?రోజువారీ కూలీలుగా జీవించే కుటుంబాలు వైద్య పరీక్షల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనవసర పరీక్షలు, రిఫరల్‌ల పేరుతో గ్రామీణ ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.అధికారులు ఎందుకు స్పందించడం లేదు..?ఇన్ని ఆరోపణలు వస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఔషధ నియంత్రణ శాఖ, పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అక్రమ వైద్య కేంద్రాలు ఎవరి అండతో నడుస్తున్నాయి? చట్టవిరుద్ధ వైద్య కార్యకలాపాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీస్తున్నారు.సమగ్ర విచారణ జరిపి నిజాలు తేల్చాలిఆర్ఎంపీల పేరిట జరుగుతున్న వైద్య కార్యకలాపాలు, ప్రైవేట్ ఆసుపత్రులు–డయాగ్నస్టిక్ కేంద్రాలతో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంబంధాలు, కమిషన్ వ్యవహారాలపై జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమని తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుని, గ్రామీణ ప్రజలను మోసాల నుంచి రక్షించేలా శాశ్వత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజా వాయిస్ వేములపల్లి** ఈనెల 10 న దేశవ్యాప్తంగా నిర్వహించే జైల్ భరో కార్యక్రమంలో కార్మిక కర్షక లోకమంతా పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు పాదూరి శశిధర్ రెడ్డి కోరారు, బుధవారం మండల కేంద్రంలో జైల్ బరో కరపత్రాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేటర్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగవంతం అమలు చేస్తుందన్నారు ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతుందన్నారు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడుదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి, నాయకులు సుకన్య, గోవర్ధని, కోడి రెక్క వెంకన్న, వదిన వెంకన్న వెంకటేష్ సంపత్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## భవిష్యత్తులో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు

- బానోత్ సీతారాం నాయక్, సీపీఎం పట్టణ కార్యదర్శి

**ప్రజా వాయిస్ మహబూబాబాద్** ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ అన్నారు.సీతారాం ఏచూరి నగర్ శాఖ సమావేశం రవి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ...దేశంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని, కార్మికుల హక్కులు హరించబడుతున్నాయని విమర్శించారు.అలాగే, దేశంలో జరిగిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం కారణంగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు.విద్యా వ్యవస్థలో మార్పు కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా లక్షలాది మంది విద్యార్థులు, యువత (జెన్–జీ) ఉద్యమిస్తే, కేంద్ర ప్రభుత్వం వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం వంటి చర్యలకు పాల్పడిందని, ఇవి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.నీతి ఆయోగ్ లెక్కల ప్రకారం గత పది సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా సుమారు 94 వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని లేదా విలీనం చేయబడ్డాయని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాట ఫలితమే అయినప్పటికీ, అది కేవలం ప్రధాని మోదీ తన ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి చేసిన చర్య మాత్రమేనని విమర్శించారు.దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ఇథనాల్ మిశ్రమ విధానంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.ప్రభుత్వాలను ప్రశ్నించే వారిపై "అర్బన్ నక్సల్స్" అనే ముద్ర వేస్తూ, వివిధ చట్టాలను ప్రయోగించడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు.రాబోయే రోజుల్లో వివిధ రంగాల ప్రజలు ప్రభుత్వ విధానాలపై అసంతృప్తితో ఉన్నారని, నీట్ పేపర్ లీకేజీపై జరిగిన ఉద్యమం కేవలం ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాలు జరుగుతాయని అన్నారు.రైతుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని, ప్రజల గొంతుకను అణచివేసే చర్యలను విరమించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైలు భరో కార్యక్రమంలో పార్టీ సభ్యులు, మేధావులు, ప్రజలు, కార్మికులు, రైతులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు,పార్టీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మందు డబ్బుతో మహిళ ఆత్మహత్యాయత్నం

- తన భర్త పేరున్న భూమిని తన పేరుపై చేయాలని అధికారులకు మొర
- పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- తన అనుమతి లేకుండా భూమి పట్టా మార్పిడి ఎలా చేస్తారని అధికారులను నిలదీత
- భూమి పట్టా మార్పిడిని వెంటనే నిలిపివేసి విచారణ చేపట్టాలని మహిళ డిమాండ్



**ప్రజా వాయిస్/తాండూర్:**భూమి పట్ట వివాదం, ఓ మహిళ మందు డబ్బాతో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన వికారాబాద్ జిల్లా పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం తీవ్ర కలకలం రేపింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దేముల్ గ్రామానికి చెందిన మోముల బాలమ్మ తన భర్త రామచంద్రి పేరుపై ఉన్న భూమిని తన పేరుపై నమోదు చేయాలని ఆందోళన వ్యక్తం చేశారు.,సర్వే నెం. 1165/262 మరియు 450/08311లో ఉన్న భూమిని తన అనుమతి లేకుండా ఇతరుల పేర్లకు మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారంలో అడ్వకేట్ నరేందర్ సింగ్, అడ్వకేట్ అరుణ్ నాయక్, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్‌తో పాటు సంబంధిత రెవెన్యూ అధికారుల ప్రమేయం ఉందని ఆమె ఆరోపించారు.ఈ భూమి వ్యవహారానికి సంబంధించి తనకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, విచారణ జరపకుండా పట్టా మార్పిడి ప్రక్రియ చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తన ప్రమేయం లేకుండా భూమిని ఇతరుల పేరుపై ఎలా మార్పిడి చేస్తారని అధికారులను నిలదీసింది. అంతేకాకుండాభూమి వివాదం కారణంగా తనకు ప్రాణహాని ఉందని, కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూమి పట్టా మార్పిడిని వెంటనే నిలిపివేసి, సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులకు కోరారు.

## నేడు మండల సమీక్షా సమావేశం

**ప్రజా వాయిస్ వేములపల్లి** నేడు ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో జితేందర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్రావు అధ్యక్షతన నిర్వహించే సమీక్షా సమావేశానికి ఆయా గ్రామా సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో తమ నివేదికలతో హాజరై సమావేశాన్ని విజయాంతం చేయాలని కోరారు

## కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు!

- మండల ప్రెసిడెంట్ తీరు పై పలువురి కార్యకర్తల అసంతృప్తి.
- కార్యకర్తలను సమన్వయం చేయడంలో పార్టీ ప్రెసిడెంట్ విఫలం!
- కొంతమందికే ప్రాధాన్యతనిస్తున్నారంటూ ఆరోపణలు
- ఈ అంశంపై పార్టీ అధినాయకత్వం ఆలోచించాలని కార్యకర్తల అభిప్రాయం

.**ప్రజా వాయిస్/తాండూర్:** కాంగ్రెస్ పార్టీలో ఇటీవల కార్యకర్తల మధ్య కొంత అసంతృప్తి పెరుగుతున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మండల అధ్యక్షుడి పనితీరుపై పలువురు కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.కార్యకర్తల అభిప్రాయం ప్రకారం, ఎమ్మెల్యే ఎక్కడ కార్యక్రమాలకు హాజరైతే అక్కడే మండల అధ్యక్షుడు ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేయడంలో తగినంత శ్రద్ధ చూపడం లేదని వారు పేర్కొంటున్నారు.అదేవిధంగా, పార్టీ బలోపేతానికి సంబంధించి తీసుకునే కొన్ని నిర్ణయాల్లో అందరికీ సమాన ప్రాధాన్యం దక్కడం లేదని, కొందరికి మాత్రమే అధిక ప్రాధాన్యం ఇస్తూ, మరికొందరిని దూరంగా ఉంచుతున్నారనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది.దీంతో కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన పలువురు కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారనే చర్చ సాగుతుంది.పార్టీ మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్తను సమానంగా గౌరవించి, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లే విధానాన్ని అవలంబించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

**జన్మదిన వేడుకల సమాచారంపై అసంతృప్తి.!**

తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మండల పార్టీ అధ్యక్షుడు ముందస్తు సమాచారం ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందకపోవడంతో కొందరు కార్యక్రమానికి హాజరుకాలేకపోయారనే చర్చ జరుగుతోంది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా, పార్టీకి సంబంధించిన ప్రతి కార్యక్రమం గురించి నాయకులు, కార్యకర్తలకు ముందస్తుగా సమాచారం అందించి, అందరినీ సమన్వయంతో కలుపుకొని వెళ్లేలా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కార్యకర్తలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాగే పునరావృతం అయితే పార్టీ మారడానికి సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.





## సర్వేపేట గ్రామ సమీప వాగులో గల్లంతైన వ్యక్తి మృతదేహం వెలికితీత

**ప్రజా వాయిస్ మహాదేవపూర్ ప్రతినిధి** భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం సర్వేపేట గ్రామానికి చెందిన కుమ్మరి అంకయ్య ఈ నెల 4వ తేదీన కుమ్మరి బక్కయ్యతో కలిసి గ్రామ సమీపంలోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లగా, ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతయ్యాడు.సమాచారం అందుకున్న వెంటనే పలిమెల పోలీస్ స్టేషన్ ఎస్ఐ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే చీకటి పడటంతో పాటు ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆ రోజు గాలింపు చర్యలను నిలిపివేశారు.నేడు (05-08-2026) ఉదయం 5 గంటల నుంచి మహదేవ్‌పూర్ సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలిమెల ఎస్ఐ శశాంక్, ఆర్ఎస్ఐ అజహర్, డీఆర్ఎఫ్ సిబ్బంది, పలిమెల పోలీసు సిబ్బంది, పంకెన మత్స్యకారులు, గజ ఈతగాళ్లు సమన్వయంతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.ప్రతికూల వాతావరణం, బురదతో నిండిన నీరు, లోతైన ప్రవాహం వంటి క్లిష్ట పరిస్థితులను సైతం లెక్కచేయకుండా డీఆర్ఎఫ్ సిబ్బంది, పంకెన మత్స్యకారులు, గజ ఈతగాళ్లు ఎంతో ధైర్యసాహసాలతో నిరంతర శ్రమ చేసి గాలింపు కొనసాగించారు. వారి కృషి ఫలితంగా మధ్యాహ్నం సుమారు 12 గంటలకు కుమ్మరి అంకయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బురద నీటిలో గంటల తరబడి శ్రమించి గాలింపు చేపట్టిన డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, మత్స్యకారులు, ఈతగాళ్ల సేవలను మండల ప్రజలు అభినందిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలోనూ ఎగువ ప్రాంతాల్లోనూ కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద ప్రవాహం పెరిగిందని పలిమెల ఎస్ఐ తెలిపారు. గోదావరి తీరం వెంబడి నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గోదావరి తీరం వెంట చేపల వేటకు వెళ్లేవారు, పశువులను మేపేందుకు తీసుకెళ్లేవారు, అలాగే ఇతర ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నది ఒడ్డుకు వెళ్లరాదని హెచ్చరించారు. వరద ఉద్ధృతి పూర్తిగా తగ్గే వరకు అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించి తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## హైడ్రా చీఫ్ రంగనాథ్‌తో రమ్యారావు భేటీ

- భూ కబ్జాల నియంత్రణపై తాజా పరిణామాలపై సుదీర్ఘ చర్చ
- అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలకు హైడ్రా చీఫ్‌కు అభినందనలు
- ప్రజాహిత పరిపాలనలో హైడ్రా చర్యలు ప్రశంసనీయమన్న టీపీసీసీ సీనియర్ నాయకురాలు

**ప్రజా వాయిస్,హైదరాబాద్:**హైడ్రా చీఫ్ శ్రీ రంగనాథ్‌ను టీపీసీసీ సీనియర్ నాయకురాలు శ్రీమతి రమ్యారావు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో భూ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు సంబంధించి జరుగుతున్న తాజా పరిణామాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు.భూ కబ్జాదారులపై హైడ్రా చేపడుతున్న కఠిన చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని రమ్యారావు పేర్కొన్నారు. అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్ట వేయడంలో హైడ్రా చీఫ్ రంగనాథ్ సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడుతూ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ఇలాంటి చర్యలు మరింత కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు.



# మొక్కజొన్న చేనులో భారీ కొండచిలువ బీభత్సం

- స్వప్నఅనే మహిళపై దాడి
- 12 అడుగుల కొండచిలువతో ఆస్పత్రికి పరుగులు
- ప్రాణాపాయం నుంచి బయటపడిన మహిళ
- వైద్యం చేసి కాపాడిన టిఆర్పి పార్టీ జనగామ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మాచర్ల బిక్షపతి



**ప్రజా వాయిస్/జనగామ** ( రఘునాథపల్లి )జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కాంచనపల్లి గ్రామంలో భారీ కొండచిలువ కలకలం రేపింది. గ్రామానికి చెందిన స్వప్న అనే మహిళ మొక్కజొన్న చేనులో పనిచేస్తుండగా సుమారు 12 అడుగుల పొడవున్న కొండచిలువ ఒక్కసారిగా ఆమెపై దాడి చేసింది. దీంతో భయభ్రాంతులకు గురైన స్వప్నను కుటుంబ సభ్యులు వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.స్వప్నను ఆస్పత్రికి తీసుకెళ్లిన కుటుంబ సభ్యులు, ఆమెపై దాడి చేసిన భారీ కొండచిలువను సైతం పట్టుకుని ఆస్పత్రి వద్దకు తీసుకురావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఘటనతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.కొండచిలువ దాడిలో గాయపడిన స్వప్న కు జనగామ ఏరియా ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం స్వప్న ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిందని, మెరుగైన వైద్యం అందిస్తున్నామని డాక్టర్ కన్నెల్ మాచర్ల భిక్షపతి తెలిపారు.పంట పొలాల్లో పనిచేసే సమయంలో రైతులు, వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు కోరుతున్నారు. భారీ కొండచిలువ సంచారం నేపథ్యంలో సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చందాపూర్ పారిశ్రామికవాడలో గంజాయి అమ్మకాల జోరు

- పేరుకే హోటల్లు అమ్మేదంతా గంజాయి, మద్యం
- మొద్దు నిద్రలో ఎక్సైజ్ శాఖ అధికారులు
- బీహార్ వలస కార్మికులే అత్యధికంగా గంజాయి కొనుగోలు
- పటాన్చెరు, సదాశివపేటలో సైతం అదే దందా
- పేర్కే స్పెషల్ డ్రైవ్... ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు



**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** బీహార్, ఒరిస్సా ప్రాంతానికి చెందిన వలస కార్మికులు సంగారెడ్డి జిల్లాలోని వివిధ పారిశ్రామిక ప్రాంతాలలో లేబర్ కూలీలుగా పరిశ్రమలలో పనిచేస్తున్నారు. ఇందుకు ఆయా కంపెనీలకు సంబంధించిన కాంట్రాక్టర్లు కంపెనీ సమీపంలోనే ప్రత్యేకంగా రేకుల షెడ్లు వేసి వారు నివాసం ఉండేందుకు ఏర్పాటు చేశారు. దీంతో పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు సాయంత్రం,ఉదయం పూట మద్యం సేవించడంతోపాటు గంజాయిని సైతం సేవిస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. దీనికి నిదర్శనమే హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారులో గల వివిధ పరిశ్రమల సమీపంలో ఏర్పాటు చేసిన హోటల్లలో పేరుకే చాయి, భోజనంఅనీ బోర్డులు పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు. వాటీ సాకున గంజాయితో పాటు మద్యం కూడా విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్న దృశ్యాలు దర్శనమిచ్చాయి. ఎందుకంటే ఈ ప్రాంతంలో అత్యధికంగా బీహార్ ప్రాంతానికి చెందిన కార్మికులు పనిచేయడంతో వారికి సాయంత్రం మత్తులో మునిగిపోయే అలవాటు పడింది. అందుగ్గాను దర్జాగా పరిశ్రమల సమీపంలో హోటళ్లు ఉన్న అందులో చాయ్ భోజనం కంటే మద్యం గంజాయి అమ్మకాలే అధికంగా విక్రయిస్తున్నారు. మద్యానికి, గంజాయికి బానిసైనా కార్మికులు తప్పనిసరి పరిస్థితుల్లో వివిధ ప్రాంతాల నుంచి గంజాయిని తెప్పించుకొని సేవిస్తున్నట్లు అర్థమవుతుంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఆ రాష్ట్రానికి చెందిన ఐదు మంది ముఠా సభ్యులు కూడా కేవలం గంజాయి సరఫరా కోసమే ఉన్నట్లు తెలిసింది. గతంలో హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఐదు మందిపై కూడా గంజాయి కేసు నమోదు అయినట్లు సమాచారం. జైలుకు వెళ్లి తిరిగి వచ్చాక ఎప్పటిలాగే గంజాయి వ్యాపారాన్ని యధావిధిగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇక జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సదాశివపేట పట్టణ శివారులో కూడా పలు పరిశ్రమలు ఏర్పాటు కావడంతో జహీరాబాద్ నుంచి నేరుగా సదాసిపేటకు గంజాయి సరఫరా అవుతున్నట్లు తెలిసింది. గంజాయి సరఫరా చేసే ముఠా సభ్యులు పరిశ్రమల వద్ద ఉన్న హోటల్లను టార్గెట్ గా చేసుకొని వారితో నెలవారీగా మాట్లాడుకొని అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. అనుకోని పరిస్థితుల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తే ఎవరి పేరు ఎక్కడ బయట పెట్టకూడదు అని... అవసరమైతే కేసుకు ఖర్చు అయ్యే డబ్బులు మొత్తం గంజాయి అమ్మకంతో వచ్చిన డబ్బుల నుంచి ఖర్చు చేస్తామని ముందుగా ఒప్పందం చేసుకుంటున్న సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే పటాన్చెరువు, పాషా మైలారం, జిన్నారం పారిశ్రామిక ప్రాంతంలో సైతం గంజాయి తో పాటు ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్నారు.

### విద్యాసంస్థల వద్ద డ్రగ్స్.....

ఉన్నత విద్య సంస్థలైన ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీ ల వద్ద రాత్రి వేళలో పెద్ద ఎత్తున గంజాయి తో పాటు డ్రగ్స్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. జ్యోతి యువకులు అనే తేడా లేకుండా డ్రగ్స్ కు బానిస కావడంతో అర్ధరాత్రి వరకు కూడా జాతీయ రహదారిపై ఉన్న హోటల్ల వద్ద ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులు దర్శనమిస్తున్నారు. కొన్ని సందర్భాలలో అయితే యువతులు దర్జాగా బహిరంగ ప్రదేశాలలోనే సిగరెట్లు సేవిస్తూ దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ప్రముఖ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి ) విద్యార్థులు అయితే మరి రెచ్చిపోయి తెల్లవారుజాము వరకు క్యాంపస్ సమీపంలో ఉన్న ఒక ప్రైవేట్ హోటల్లో గంజాయి సేవిస్తూ దర్శనమిస్తున్నారు. క్యాంపస్ లో నుంచి రాత్రి 8 అయితే బయటకు అనుమతించవద్దు. కానీ సెక్యూరిటీ సిబ్బంది, క్యాంపస్ ఇన్చార్జిల నిర్లక్ష్యం కారణంగా ఎప్పుడంటే అప్పుడు విద్యార్థులు వచ్చి వెళుతున్న పట్టించుకునే వారు లేకపోయారు. కొన్ని సందర్భాలలో గంజాయి మత్తులో విద్యార్థులు ఐఐటి భవనం పైనుంచి దుంకి ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అయినా అధికారులు మాత్రం స్పందించకపోవడమే కాకుండా కనీసం విద్యార్థులు బయటకు వెళ్లకుండా నివారించే ప్రయత్నం కూడా చేయలేకపోతున్నారు. ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని జవహర్లాల్ నెహ్రూ ఇంజనీరింగ్ కాలేజీలో సైతం గంజాయి డ్రగ్స్ అమ్మకాలు సాగుతున్నాయని సమాచారం. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శ్రీరంగాపూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మహదేవ్ సాగర్ ఎన్నిక

**శ్రీరంగాపూర్ (ఆగస్టు 5)ప్రజా వాయిస్** న్యూస్ శ్రీరంగాపూర్ మండల సర్పంచుల సంఘం నూతన అధ్యక్షుడిగా మహదేవ్ సాగర్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రసిద్ధ రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో సర్పంచుల సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులు మాట్లాడారు.


మండలంలోని అన్ని గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులుగా వెంకటయ్య యాదవ్,ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకటయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా సుజాత, ప్రధాన కార్యదర్శిగా శిరీష, కోశాధికారిగా విజయ్ కుమార్ రెడ్డి, కార్యవర్గ



సభ్యులుగా మద్దిలేటి, రాముడు, భారతి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, రాజు యాదవ్ , తెల్ల గౌడు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ బిల్లు మీ పేరు మీదకు మార్చుకోవాలా..?

- జస్ట్ రూ.25 కడితే చాలు.. ఆన్ లైన్ లో చాలా ఈజీ




**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** కరెంట్ బిల్లు మీ పేరు మీదకు మార్చుకోవాలా.. చాలామందికి ఈ ప్రాసెస్ ఎలానో తెలియక దళారులను ఆశ్రయిస్తుంటారు. దళారులకు వేలకు వేలు అప్పగిస్తూ ఉంటారు. అయితే వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పని లేదు. మీరు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా సులువుగా మార్చుకోవచ్చు.కరెంట్ బిల్లు మీ పేరు మీదకు మార్చుకోవాలా..? జస్ట్ రూ.25 కడితే చాలు.. ఆన్‌లైన్‌లో చాలా ఈజీ..చాలామంది నగరాలు, పట్టణాల్లో శాశ్వతంగా ఇల్లు, ఫ్లాట్ లాంటివి కొనుగోలు చేస్తూ ఉంటారు. కూడబెట్టుకున్న డబ్బులతో కొనుగోలు చేసి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటారు. అయితే కరెంట్ బిల్లులో ఇంటి లేదా బిల్డింగ్, ఫ్లాట్ యజమాని పేరు ఉంటుంది. శాశ్వతంగా ఇంటిని కొనుగోలు చేసిన సందర్భంలో విద్యుత్ బిల్లులో మీ పేరు లేకపోవడం వల్ల పర్మినెంట్ అడ్రస్ ప్రూఫ్ అనేది మీకు ఉండదు. దీంతో మీరు ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయంలో మీ పేరుపైకి కరెంట్ బిల్లు మార్చుకోవడం వల్ల మీకు పర్మినెంట్ అడ్రస్ ప్రూఫ్ ఉండటంతో పాటు అనేక పనులకు ఉపయోగపడుతుంది. అయితే ఇది ఎలా మార్చుకోవాలనేది చాలామందికి తెలియక వదిలేస్తుంటారు. కేవలం రూ.25తో సులువుగా కరెంట్ బిల్లులో మీ పేరు వచ్చేలా చేసుకోవచ్చు. ఈ సింపుల్ ఆన్‌లైన్ ప్రాసెస్ ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం. ఏయే డాక్యుమెంట్స్ అవసరంరిజిస్టర్డ్ సేల్ డీడ్ లేదా గిఫ్ట్ డీడ్, ఏదైనా గుర్తింపు ధృవీకరణ పత్రం, రూ.100 నాన్ జ్యూడీషియల్ స్టాంప్ పేపర్‌తో కూడిన ఇండెమ్నిటీ బాండ్, లేటెస్ట్ కరెంట్ బిల్లు, పాస్ పోర్ట్ సైజు ఫొటో అవసరం. వీటిని ఆన్‌లైన్‌లో పీడీఎఫ్ రూపంలో అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్ ద్వారా మార్చుకోవడం ఎలా..?-తెలంగాణలో అయితే https://tgsouthernpower.org/ వెబ్‌సైట్లోకి వెళ్లాలిఅనంతరం హోమ్ పేజీలో కన్స్యూమర్ సర్వీసెస్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి, అందులో కన్జూమర్ సర్వీస్ రిక్వెస్ట్ ఆప్షన్ ఎంచుకోవాలి, ఆ తర్వాత కరెంట్ బిల్లుపై ఉండే యూనిక్ సర్వీస్ నెంబర్, మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి, మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీని నమోదు చేయాలి, అక్కడ అడ్రెస్ చేంజ్, టైటిల్ ట్రాన్స్‌ఫర్, కేటగిరీ మార్పు, లైన్లు, అదనపు లోడ్ మార్పు వంటి ఆప్షన్లు కనిపిస్తాయి,టైటిల్ ట్రాన్స్‌ఫర్ ఆప్షన్ ఎంచుకోవాలి,అప్లికేషన్ ఫారంలో అవసరమైన వివరాలు నింపి డాక్యుమెంట్స్ అప్ లోడ్ చేయాలి, అనంతరం రూ.25 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలి...ఆ తర్వాత సబ్మిట్ చేస్తే సరిపోతుంది, వీటిని అప్ లోడ్ చేయడం తప్పనిసరి ఆధార్, పాన్ లాంటి ఏదైనా గుర్తింపు ధృవీకరణ పత్రం జేపీజీ, పీఈజీ ఫార్మట్‌లో 100కేబీ సైజులోపు అప్‌లోడ్ చేయాలి. ఇక సేల్ డీడ్ 5ఎంబీ లోపు పీడీఎఫ్ ఫార్మట్‌లో అప్‌లోడ్ చేయాలి. వాటిపై మీ సంతకం చేసి అనంతరం స్కాన్ పేపర్లను అప్‌లోడ్ చేయాలి. రూ.100 నాన్ జ్యూడీషియల్ స్టాంప్ పేపర్ బాండ్ ఫార్మట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. దానిని డౌన్ లోడ్ చేసుకుని అదే ఫార్మట్‌లో అప్‌లోడ్ చేయాలి.

# డిగ్రీ ప్రవేశాలకు స్పెషల్ ఫేజ్ చివరి అవకాశం

- విద్యార్థులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలి
- ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. మల్లేశం.




**ప్రజా వాయిస్; ములుగు జిల్లా:/** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ ప్రత్యేక దశ (స్పెషల్ ఫేజ్) ద్వారా చివరి అవకాశం కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. మల్లేశం తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి, కళాశాల విద్య కమిషనర్ ఎ. దేవసేన నిర్ణయంతో ఈ ప్రత్యేక దశ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

### ఆగస్టు 6 నుంచి 11 వరకు నమోదు:

ఈ నెల 6 నుంచి 11వ తేదీ వరకు రూ.400 చెల్లించి దోస్త్‌లో నమోదు చేసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగును ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరేందుకు ఇదే చివరి అవకాశమని, వినియోగించుకోకపోతే ఒక విద్యా సంవత్సరం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

**మూడు దశల ప్రవేశాల అనంతరం క్రింది కోర్సుల్లో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.**

★ బీఎస్సీ (లైఫ్ సైన్సెస్)
★ బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్)
★ బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్)
★ బీఏ (హెచ్ఈపీ)
★ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమైన బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్)

**ప్రవేశానికి అవసరమైన ధ్రువపత్రాలు:**

★ ఆధార్ కార్డు
★ ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్
★ రంగు ఫొటో
★ పదో తరగతి మెమో
★ ఇంటర్ మెమో లేదా హాల్ టికెట్
★ 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు
★ తాజా కుల, ఆదాయ ధ్రువపత్రాలు.

### ఉద్యోగ భరోసాతో బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్):

ఈ విద్యా సంవత్సరం నుంచి అప్రెంటిస్‌షిప్‌తో కూడిన బీకాం (బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరె న్స్) కోర్సును ప్రారంభించినట్లు తెలిపారు. మొదటి రెండు సంవత్సరాల్లో సబ్జెక్టులతో పాటు ఉపాధికి అవసరమైన నైపుణ్యాలను బోధిస్తారు. చివరి సంవత్సరంలో బ్యాంకులు, బీమా సంస్థ లు, ఇతర ఆర్థిక సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ కల్పించి నెలకు సుమారు రూ.8 వేల వరకు స్టైపెండ్ అందిస్తారు. మూడు సంవత్సరాల కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. ప్రవేశాలకు సంబంధించిన వివరాల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులోని జిల్లా స్థాయి దోస్త్ సహాయ కేంద్రా న్ని లేదా దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. శంకర్‌ను సంప్రదించాలని సూచించారు. విద్యా ర్థులు చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్, అధ్యాపకులు కోరారు.



# ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా కాకి రంగరాజ్‌కు ఘన సన్మానం

**ప్రజా వాయిస్,వికారాబాద్:**ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా నియమితులైన కాకి రంగరాజ్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త సత్యనారాయణ సెట్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కాకి రంగరాజ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, స్థానిక సంస్థల బలోపేతానికి ఆయన సేవలు ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ 31వ వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కాకి రంగరాజ్‌కు అభినందనలు తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. బుధవారం భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ (ఐక్య) యం సి పి ఐ (యు) హన్మకొండ జిల్లా పార్టీ జనరల్ బాడీ సమావేశం పెద్ది రెడ్డి మహేందర్ రెడ్డి అధ్యక్షత సింగారం గ్రామం లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ గాదగొని రవి హాజరై మాట్లాడారు హైటెక్ హంగులతో జాతీయ ప్రమాణాలతో కూడిన హన్మకొండ మహానగరంలో మధ్యతరగతి కాలనీల్లో, పేద ప్రజల మురికివాడల్లో కూడా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వర్షాకాలం వస్తే హన్మకొండ సముద్రమయం కావడం,ఇళ్ల స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజలను నిలదీసే ఉద్యమాలు లేకనే సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, తక్షణ ప్రజా పథకాల అమలు కోసం, స్థానిక సమస్యలు, ప్రజల ఆరోగ్యంపై భవిష్యత్తులో ఎంసిపిఐ(యు) ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతంగా బిజెపి పాలన ఉందని వారు ఆరోపించారు. దేశంలో ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కూడబెట్టడమే బిజెపి పాలన అని, లక్షల కోట్ల అప్పులు పెట్టి పేదరికాన్ని పెంచుతున్నారని అన్నారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనను మారుస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎంసిపిఐ(యు) తగిన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశం లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డీ హంస రెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి కర్ర రాజిరెడ్డి మలోతు రాజేష్ నాయక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీపురు ఒధయ్య, జిల్లా కమిటీ సభ్యులు యం.డి ఉస్మాన్, కుసం బుచ్చయ్య, వక్కల కిషన్, మంద భద్రయ్య, బలుగురీ రాజేశ్వరరావు బలుగురి ప్రభాకర్ రావు, కునురీ వెంకటేశ్వరావు, అన్నబోయిన ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



# పీఆర్టీయూ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

**ప్రజా వాయిస్ / మోమిన్‌పేట్** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్ టీయూ) తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుధవారం మోమిన్‌పేట్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను యూనియన్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టడంతో పాటు, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి, సంక్షేమ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్, రాష్ట్ర బాధ్యులు మల్లయ్య, మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి దండు రమేష్, మండల గౌరవ అధ్యక్షులు ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, గౌరీశంకర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, గౌరవ సభ్యులు యాకూబ్, సంతోష్ కుమార్, బాబురావు, రాందాస్, నాగేశ్, నాగేశ్వర్, మదన్, రాఘవేందర్ తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, విద్యా రంగ అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు యూనియన్‌లో సభ్యత్వం నమోదు చేసుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు.

# చిన్నగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాశన కార్యక్రమం

- హాజరైన మండల విద్యాధికారి తరి రాము, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి

**ప్రజా వాయిస్, పెద్దవూర.** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిన్నగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అన్నప్రాశన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి తరి రాము,చిన్నగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న పిల్లలకు తల్లిపాలు అమృతం లాంటివని, బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆరు నెలల వయసు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు పోషకాహారాన్ని అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను, పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ హేమలత, ఆశా వర్కర్ చెన్ను మంగమ్మ, అలాగే గ్రామానికి చెందిన బాలింతలు, గర్భిణులు, చిన్నారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.





# సమన్వయంతో పనిచేయాలి

- అధికారులు,ప్రజాప్రతినిధులకు సూచించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- కోట్ పల్లి లో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు

**కోటపల్లి/ప్రజా వాయిస్:** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం కోటపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని స్పీకర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. అలాగే నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టామని, ఇప్పటికే కొన్ని రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మిగిలిన రోడ్లను కూడా దశలవారీగా పూర్తి చేస్తామని వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలు వెల్లడించారు.సమావేశంలో ఎన్నారం సర్పంచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను కొందరు వ్యక్తులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లారు.కరీంపూర్ సర్పంచ్ షబానాబి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉండడంతో పాటు వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.జిన్నారం సర్పంచ్ హుస్సేన్ మాట్లాడుతూ మైలార్ దేవరాపల్లి–జిన్నారం గేట్ మధ్య రహదారి పూర్తిగా దెబ్బతినడంతో జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రహదారి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తమ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన కుటుంబాలు ఇంకా ఉన్నాయని, అదనపు గృహాలను మంజూరు చేయాలని కోరారు.స్పీకర్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కోటపల్లి ప్రాజెక్టుకు రూ.90 కోట్లు మంజూరయ్యాయని, 9 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో సుధీర్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్, డీఎస్పీ అంజయ్య, తహసీల్దార్ ఆనంద్‌రావు, ఎంపీడీవో హేమంత్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

# గురుకులంలో రాత్రి బస చేసిన ఎమ్మెల్యే

- విద్యార్థులతో కలిసి అల్పాహారం
- దామరచర్ల బాలుర గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించిన బత్తుల లక్ష్మారెడ్డి
- హాస్టల్ , భోజనశాల, పరిశుభ్రత, వసతి సౌకర్యాలపై క్షుణ్ణ పరిశీలన
- విద్యార్థులతో మమేకమై సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- బాలికల గురుకుల కళాశాలలో అసెంబ్లీలో పాల్గొని సంక్షేమ పథకాలపై అవగాహన
- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు





**ప్రజా వాయిస్, మిర్యాలగూడ:** గిరిజన గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు. దామరచర్ల మండలంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి ఆయన ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో కలిసి బస చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముందుగా పాఠశాల ఆవరణ, హాస్టల్ గదులు, భోజనశాల, మరుగుదొడ్లు, పరిశుభ్రత, విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, భోజనాల నాణ్యత, హాస్టల్ వసతులు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల దైనందిన జీవన విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు అదే రాత్రి హాస్టల్ లో బస చేశారు.బుధవారం ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన ఎమ్మెల్యే పాఠశాల ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యే జీవితాన్ని మార్చే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం దామరచర్ల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల కళాశాలను సందర్శించిన బత్తుల లక్ష్మారెడ్డి అక్కడి విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. కళాశాల అసెంబ్లీలో పాల్గొని ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, విద్యా సదుపాయాల గురించి వివరించారు. ఎలాం టి సమస్య వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.విద్యార్థులు ప్రస్తావించిన సమస్యలపై సంబంధిత అధికారులతో వెంటనే మాట్లా డి పరిష్కార చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే హామీలతో గురుకుల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే వెళ్లగానే... పదవీ విరమణ కార్యక్రమానికి పరుగులు పెట్టిన గురుకుల సిబ్బంది

- రాత్రంతా హాస్టల్ లో బస చేసి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- విద్యార్థులను వదిలేసి కార్యక్రమాలకు హాజరు కావడంపై విమర్శలు
- ప్రజాప్రతినిధి కష్టపడుతుంటే... అధికార యంత్రాంగం నిర్లక్ష్యమా
- వాస్తవాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్

**ప్రజా వాయిస్,మిర్యాలగూడ.**గిరిజన విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దామరచర్ల ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకులంలో రాత్రంతా హాస్టల్‌లో బస చేసి, విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. అయితే ఎమ్మెల్యే పాఠశాల నుంచి వెళ్లిన అనంతరం ప్రధానోపాధ్యాయుడు సహా పలువురు ఉపాధ్యాయులు పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పాఠశాల విడిచి వెళ్లినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.విద్యార్థుల కోసం ప్రజాప్రతినిధి రాత్రంతా హాస్టల్‌లో ఉండగా, మరుసటి రోజు విధి సమయంలోనే ఉపాధ్యాయులు పదవీ విరమణ కార్యక్రమాలకు హాజరు కావడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల విద్య, పర్యవేక్షణ కంటే వ్యక్తిగత కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇచ్చారా? అనే విమర్శలు వినిపిస్తున్నాయి.పేద, గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో శ్రమిస్తుంటే, బాధ్యత వహించాల్సిన అధికార యంత్రాంగం మాత్రం అదే స్థాయిలో స్పందించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




# మందు సిండికేట్ మాయాజాలం

- మా షాపులోనే కొనాలి' అంటూ బెల్ట్ షాపులపై ఒత్తిళ్ల ఆరోపణలు
- ఎంఆర్ పీకి మించి విక్రయాలు.. బస్టాండ్ పక్కనే వైన్స్ షాప్ పై ప్రజల అభ్యంతరాలు
- ప్రైవేట్ పోలీసింగ్ చేస్తున్నదెవరు..? ఎక్సైజ్ అధికారుల మౌనంపై ప్రశ్నలు
- అక్రమాలపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్








**జా వాయిస్,అనంతగిరి:** ప్రభుత్వ నియంత్రణలో ఉండాల్సిన మద్యం వ్యాపారం అనంతగిరి మండలంలో కొందరి చేతుల్లోకి వెళ్లిపోయిందా ప్రభుత్వ యంత్రాంగానికే పరిమితమైన అధికారాలను ప్రైవేట్ వ్యక్తులే వినియోగిస్తున్నారా మండలంలో జరుగుతున్న పరిణామాలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్‌షాపుల నిర్వహణ, బెల్ట్‌షాపుల వ్యవహారం, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయాలు, ఇతర మండలాల నుంచి మద్యం రాకను అడ్డుకోవడం వంటి అంశాలు ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీశాయి.

### మా షాపులోనే కొనాలి.. లేదంటే అడ్డగింతలే..!

మండలంలో కొందరు వైన్‌షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి తమ వ్యాపార ప్రయోజనాల కోసం ఇతర మండలాల నుంచి మద్యం తీసుకొస్తున్న బెల్ట్‌షాపుల నిర్వాహకులను అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మా షాపులోనే కొనాలి అంటూ ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని, వినకపోతే మద్యం స్వాధీనం చేసుకోవడం, బెదిరింపులకు దిగుతున్నారన్న ప్రచారం సాగుతోంది.

### ప్రైవేట్ పోలీసింగ్ కు ఎవరు అధికారం ఇచ్చారు..?

వాహనాలు తనిఖీ చేయడం, మద్యం స్వాధీనం చేసుకోవడం, రవాణాను అడ్డుకోవడం వంటి అధికారాలు పోలీసు, ఎక్సైజ్ శాఖలకే పరిమితం. అలాంటిది ప్రైవేట్ వ్యక్తులు ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారంటే ఎవరి అండతో అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### బెల్ట్ షాపుల జోరు.. వినియోగదారుల జేబులకు చిల్లు

మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయిస్తూ వినియోగదారుల నుంచి అదనపు వసూళ్లు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ పర్యవేక్షణ లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

### బస్టాండ్ పక్కనే వైన్స్ షాప్..ప్రజలకు ఇబ్బందులు

ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే బస్టాండ్ సమీపంలో వైన్స్ షాప్ నిర్వహించడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, విద్యార్థులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలుమార్లు ఫిర్యాదులు చేసినా చర్యలు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి

వైన్‌షాపుల నిర్వహణ, సిండికేట్ వ్యవహారం, బెల్ట్‌షాపుల కార్యకలాపాలు, ఎమ్మార్పీకి మించి విక్రయాలు, ఇతర మండలాల నుంచి మద్యం రాకను అడ్డుకుంటున్నారన్న ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో నిజానిజాలు నిర్ధారించి, చట్ట విరుద్ధ చర్యలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ముర్రుపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి



**ప్రజా వాయిస్, వేములపల్లి:** పుట్టిన వెంటనే బిడ్డకు ఇచ్చే ముర్రుపాలు పిల్లలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ఎంతో గానో తోడ్పడుతాయని సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పరిమి రజిని అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సామూహిక అన్నప్రసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు తల్లులు తమ పిల్లలకు ఆరు నెలల వరకు తమ పాలన పట్టించాలని ఏడవ నెల నుంచి రెండు సంవత్సరాల వరకు పాలతో పాటు అనుబంధ పోషక ఆహారాన్ని అందించడం ద్వారా బిడ్డ ఎంతో ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హాజీ మాతంగి సుధీర్ హెల్త్ సూపర్వైజర్ శాంత ఏఎన్ఎం శైలజ సునీత అంగన్వాడి టీచర్లు జయమ్మ శశికళ పద్మ రజిత ఆశా వర్కర్లు విగ్నేశ్వరి ప్రేమలత యాదమ్మ తల్లులు గర్భిణులు పాల్గొన్నారు

## ప్రభుత్వ చౌకదారుల దుకాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్-బద్దెల శ్రీనివాస్ యాదవ్



**ప్రజా వాయిస్/డిండి :** నల్గొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో ప్రభుత్వ చౌకాదారుల దుకాణం షాప్ నెంబర్ 8 ని డిండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ (రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు). బద్దెలశ్రీనివాస్ యాదవ్ ,జర్పుల లక్ష్మి తిరుపతి , షాపు డీలర్ వరిమల్ల మల్లేష్ తో కలిసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ వర్కాల బాల నారాయణ, ఉప సర్పంచ్ బద్దెల బాల లింగయ్య, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ బి. శశికళ, పాల్గొన్నారు.డీలర్ మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నూతన రేషన్ షాపు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇడికుడి జగదీశ్వర చారి,అంబటి లక్ష్మణ్,గడిగ నాగరాజు, పులిజాల శ్రీనివాస్,బద్దెల పెద్దయ్య,పెనిమిళ్ల చంద్రమౌళి,ఇడికుడి చంద్రమౌళి,నీళా నాగభూషణం, నెంబర్స్ లింగయ్య, పెనిమిళ్లఅనిల్,మాడ్గులకొండల్,బద్దెల చిన్న పాపయ్య,శిగ అర్జున్,ఉలుకుంద క్రిష్ణాజి,రగడంపల్లి వెంకటయ్య, దొడ్డి ఆంజనేయులు,మద్దెల విక్రమ్,బర్పటి లక్ష్మయ్య,గడ్డంఅనిల్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

## సోలార్ యూనిట్ల ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయాలి..

- కలెక్టర్ సత్య శారద
- గృహజ్యోతి వినియోగదారుని ప్రతి ఇంటిపై 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఉచితం.



**ప్రజా వాయిస్ వరంగల్ (రాయపర్తి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుల ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను సందర్శించి, పనుల పురోగతిపై తెలంగాణ రెడ్కో మరియు విద్యుత్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలిన లబ్ధిదారుల ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి గృహజ్యోతి వినియోగదారుని ఇంటిపై 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి ఇంటికి నెలకు సుమారు 240 నుంచి 250 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, స్వీయ వినియోగం అనంతరం మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు పంపించడం ద్వారా లబ్ధిదారులు అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ రామిరెడ్డి, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ శ్రీ రాజేందర్, రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసులు, టీజీ రెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ నవీన్ కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ ఏఈ మరియు సిబ్బంది, పోతిరెడ్డిపల్లి, కిస్టాపూర్ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి సాంఘిక సంక్షేమ పాఠశాలలో హెల్త్ క్యాంపు లో పాల్గొన్న స్థానిక సర్పంచ్..

- విద్యార్థులు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన..

**ప్రజా వాయిస్ వరంగల్ (రాయపర్తి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాల లో నిర్వహించిన హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సాయేంద్ర బిక్షపతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని వంటగదిని,పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య విషయాలను పాఠశాల ప్రిన్సిపల్ సరిత ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో నీరు,ఆహార పదార్థాలు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ లు సరిత, సృజన, స్వప్నలత,కల్పన సంపూర్ణ, గాయిత్రి విద్యార్థినిలు పాలుగోన్నారు



## వికేబి కిచెన్ రెస్టారెంట్ ని సందర్శించిన జర్నలిస్టుల బృందం

- వికారాబాద్ లో మంచి ఫుడ్ కి కేరాఫ్ అడ్రస్ వీకేబి
- ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ కి చిరు సన్మానం
- పాల్గొన్న అరుణ్ రెడ్డి, విశ్వనాథం, శ్రీకాంత్, జాకా వెంకట్ రెడ్డి, రాజు, ఉమేష్
- వికేబి కిచెన్ రెస్టారెంట్ ఓనర్ హరీష్ గౌడ్





**ప్రజా వాయిస్ వికారాబాద్:** వికారాబాద్ పట్టణంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన వి కె బి కిచెన్ రెస్టారెంట్ ను జర్నలిస్టుల బృందం సందర్శించారు. సాధార స్వాగతం పలికిన వి కె బి కిచెన్ రెస్టారెంట్ ఓనర్ హరీష్ గౌడ్.. హరీష్ గౌడ్ మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలోని ఎన్నో పల్లి కెసిఆర్ జూబ్లీ కాలనీ కమాన్ దగ్గర స్వయం శక్తితో ఎదిగిన నాలాంటి బిడ్డ నిబద్ధత కలిగి ఉండి మంచి ఫుడ్ అందించాలి నా వికారాబాద్ పట్టణ ప్రజలకు అని దృఢ సంకల్పంతో ఇది స్టార్ట్ చేసాము. దీనికి పది మంది జర్నలిస్టుల బృందం రావడం మాకు చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు... అదేవిధంగా ప్రజా వాయిస్ సీఈవో మేనం శ్యామ్ మాట్లాడుతూ అద్భుతమైన రుచి వంటకాలతో వికారాబాద్ ప్రజలతో పాటు మాలాంటి సుదీర్ఘ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు కూడా అద్భుతంగా అనిపించింది రెస్టారెంట్లోని ఫుడ్ ఇంకా మరింత మందికి చేరువ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వికారాబాద్ లో మంచి ఫుడ్ కావాలి అంటే వీకేబి కిచెన్ రెస్టారెంట్ గుర్తుకు వచ్చే విధంగా ఫుడ్ ఉందని జర్నలిస్టు మిత్రుల బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా వాయిస్ వికారాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ పన్నాల అరుణ్ రెడ్డి, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్టు విశ్వనాథం, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, రాజు, ఉమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి..

- ఆరిజిన్ పాఠశాల వేదికగా సౌత్ జోన్–1 తైక్వాండో పోటీలు..
- ఐదు రాష్ట్రాల నుండి 3000 మంది క్రీడాకారుల హాజరు..
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరువు ప్రజావాయిస్ :**క్రీడలు ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో భాగం కావాలని..శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆరిజిన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీబీఎస్ఈ పాఠశాలల సౌత్ జోన్–1 తైక్వాండో పోటీలను ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహద పడతాయని పేర్కొన్నారు.పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన క్రీడా మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు మైత్రి మైదానం వేదికగా ఏడాది పొడవునా వివిధ క్రీడా అంశాలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు తమ ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పటాన్చెరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదు రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పోటీలలో పాల్గొనడం పట్ల అభినందనలు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల క్రీడలకు వేదికగా నిలిచిన ఆరిజిన్ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్ఈ అబ్జర్వర్ దురై, ఆల్ఫా స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్లు వెంకటేష్, రాంబాబు, ఆరిజిన్ పాఠశాల చైర్మన్ ప్రమోద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యుత్ సమస్యలపై డీఈకి గ్రామ సర్పంచ్ వినతి

- విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు వేలాడుతున్న గ్రామానికి సరఫరా ఆటంకం..
- విద్యుత్ శాఖ డీఈకి అల్గోల్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కలిసి వినతి పత్రం సమర్పణ..

**ప్రజా వాయిస్ జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్ ను బుధవారం అల్గోల్ గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, కలిసి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు,ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, అలాగే విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని డీఈ శ్రీనివాస్ ని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన డీఈ శ్రీనివాస్ సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, తీగల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర విద్యుత్ శాఖ కూడా ఇటీవల సూచించిదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్, అలోక్, అనిల్ కుమార్ ఉన్నారు.

## పెన్షన్ కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోయిన వృద్ధురాలు

- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.

**ప్రజా వాయిస్/చందంపేట :** నల్లగొండ జిల్లా, చందంపేట మండలం, పోల్య నాయక్ తండకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు రామావత్ గూగాని భర్త రామావత్ జోగ్య బుధవారం ఉదయం పెన్షన్ తీసుకునేందుకు మూడుదండ్ల గ్రామానికి వెళ్లగా, అక్కడ అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందారు.
గ్రామస్తుల కథనం ప్రకారం, తండాలోనే పెన్షన్ పంపిణీ చేయాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందన లేకపోవడంతో వృద్ధులు సమీప గ్రామానికి మూడుదండ్ల వెళ్లాల్సి వస్తోంది. ఈ నిర్లక్ష్యమే ఒక వృద్ధులప్రాణాన్ని బలితీసుకుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా, పోస్ట్‌మ్యాన్‌పై కూడా గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. దూర ప్రాంతాలకు హైదరాబాద్ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది, పోల్య నాయక్ తండా నుండి కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి మాత్రం రావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే, కొంతమంది లబ్ధిదారుల నుంచి కమిషన్ తీసుకున్న తర్వాతే పెన్షన్ అందిస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామస్తులు చేస్తున్నారు.అలాగే, పెన్షన్ పంపిణీ సమయంలో ప్రభుత్వం అందించే అదనపు ₹16 మొత్తాన్ని కూడా లబ్ధిదారుల నుంచి తీసుకుంటున్నారని, ప్రశ్నించిన వారికి ప్రతినెల ఇదే పరిస్థితి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి నెలల తరబడి తిప్పిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం, పోస్టల్ శాఖ సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికి తీసి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పెన్షన్ కోసం తిరగాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి గ్రామంలోనే సకాలంలో పెన్షన్ అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ



**ప్రజా వాయిస్/డిండి :** నల్లగొండ జిల్లా డిండి మండలం కేంద్రంలో గల పిఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో యూత్ ఫర్ సేవా ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారి సహకారంతో పాఠశాలలో సింగిల్ పేరెంట్స్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ మరియు స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో వేజన్న మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేందర్ బాబు ,ఇంచార్జీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.శ్యాంసుందర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలగా మన మోడల్ హైస్కూల్, డిండి పాఠశాలలో స్కూల్ బ్యాగ్స్ మరియు ఎన్ ఎం ఎం ఎస్ మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని ,2025-26 సంవత్సరంలో ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షకి 18 మంది విద్యార్థులు అప్లై చేసుకుంటే ఇద్దరు(2) విద్యార్థులు సెలెక్ట్ అయ్యారు. విద్యార్థులు ఈ విజయాన్ని సాధించడానికి ఉపాధ్యాయుల సపోర్టు మరియు యూత్ ఫర్ సేవా, అరనైజేషన్ హైదరాబాద్ వారి సహకారం ఎంతో ఉపయోగపడింది. సెలెక్ట్ అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ యూత్ ఫర్ సేవా బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ శ్యామ్ సుందర్ మరియు ఉపాధ్యాయులు, యూత్ ఫర్ సేవ వాలంటీర్స్ రాఘవ , కడారి శ్రీశైలం, బాలస్వామి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన, పరీక్షలు, నిరంతర చికిత్సతోనే హెచ్ఐవీ నియంత్రణ సాధ్యం

- ప్రభుత్వ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజా వాయిస్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజల్లో అవగాహన పెంపు, హెచ్ఐవీ పరీక్షలను విస్తృతంగా నిర్వహించడం, బాధితులకు నిరంతర చికిత్స అందించడం ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎయిడ్స్ భద్రత కోసం ప్రజల భాగస్వామ్య కార్యక్రమం హస్తపుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఎయిడ్స్ భద్రత కోసం ప్రజల భాగస్వామ్య కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఇందులో భాగంగా మొదటి 95 లక్ష్యంగా హెచ్ఐవీ ఉన్న వారిని గుర్తించడం, రెండో 95 లక్ష్యంగా గుర్తించిన వారికి చికిత్స అందించడం, మూడో 95 లక్ష్యంగా చికిత్స పొందుతున్న వారి శరీరంలో వైరస్ ప్రభావాన్ని అదుపులో ఉంచడం లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెచ్ఐవీ నివారణ, పరీక్షలు, చికిత్స, వైరస్ ప్రభావాన్ని నియంత్రించడం వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ అధికారి డా. సందీప్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్య పర్యవేక్షకుడు డా. వెంకట రత్నం, దిశ సభ్యురాలు శ్రీమతి కె. జ్యోతి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భూ బాధిత రైతులకు న్యాయం చేయాలి

- ఎమ్మెల్యే జిల్లా డీఎఫ్ఓకు వినతిపత్రం అందజేసిన మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ గ్రామస్తులు



**జిన్నారం ప్రజా వాయిస్ :** జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి గ్రామ శివారులో గతంలో సర్వే నెం:285 లో సుమారు 834 ఎకరాలు భూమి గత ప్రభుత్వం రైతులకు కేటాయించిన 80 ఎకరాల భూమిని నిరుపేద రైతులకు కేటాయించి అసైన్ చేసి పట్టాలు మంజూరు చేసింది. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు ఆ భూమి అటవీ శాఖ పరిధిలోకి వస్తుందని, మా అసైన్డ్ భూ బాధిత రైతులను భూములల్లోకి రానీయకుండా, మాకు ఇచ్చిన అసైన్ భూముల్లో మేం పొజిషన్లో ఉన్నటువంటి భూమిని సైతం గుంజుకోవడానికి ప్రయత్నం చేస్తూ, ఫారెస్ట్ అధికారులు మా భూమి లోకి వెళ్లనివ్వడం లేదని, భూ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్ ఆధ్వర్యంలో కొడకంచి గ్రామ భూ బాధిత రైతులు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ)లకు వినతిపత్రం సమర్పించారు.ప్రభుత్వం అధికారికంగా బడుగు బలహీనవర్గాల రైతులకు అసైన్ చేసి పట్టాలు మంజూరు చేసిన రైతుల భూములను తిరిగి రైతులకి పొజిషన్ ఇచ్చి న్యాయం చేయాలని, అట్టి భూమి లో పొజిషన్లో ఉన్న రైతులకు న్యాయం చేయాలని, భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన రైతుల జీవనాధారమైన ఈ భూములను రక్షించి, సాగు చేసుకునేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.
వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, జిల్లా డీఎఫ్ఓ సమస్యను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో విచారణ జరిపించి సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యల తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ నకిర్తి జనార్ధన్ తెలిపారు.
కొడకంచి గ్రామ బడుగు బలహీన వర్గాల అసైన్డ్ భూ బాధితుల భూ సమస్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జిల్లా ఉన్నతాధికారులతో వెంటనే స్పందించి భూ బాధిత రైతులకు న్యాయం చేయాలని జిన్నారం మున్సిపాలిటీ చైర్మన్ నా కీర్తి జనార్ధన్, కొడకంచి గ్రామ భూ బాధ్యత రైతుల తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శిల్పానాగరాజు, కొడకంచి గ్రామ భూ బాధిత రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్.
- లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ.




**ప్రజా వాయిస్, లక్షెట్టిపేట, మంచిర్యాల జిల్లా :** రోడ్డు భద్రత సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్ తెలిపారు. బుధవారం లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి కేసుల వివరాలు సీఐ రమణమూర్తి ఎస్సై గోపతి సురేష్ లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్లో సిబ్బంది ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలన్నారు. స్టేషన్కు వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్టేషన్కు వచ్చే సందర్శకులు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెదలాలని అన్నారు. నేరాలు అదుపు చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో రాష్ డ్రైవింగ్ బైక్ రైడింగ్ లాంటివి జరిగితే వాళ్లని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వాలని మార్పు రాకుంటే కేసులు నమోదు చేయాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై వాహనదారులకు అవగాహన కల్పించాలని గంజాయి ఓపెన్ డ్రింకింగ్ పేకాట లాంటివి మన పరిధిలో లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉండాలని అన్నారు. అనంతరం రిసెప్షన్ తో పాటు సి సి టి ఎన్ ఎస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఓ

**జూలూరుపాడు, ప్రజా వాయిస్:** మండల పరిధి పడమట నర్సాపురం లోని గిరిజన బాలికల ఉన్నత పాఠశాల వసతి గృహాన్ని ఐటిడిఓ భారతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు గుగులోతు వంశీ, పృథ్వీ లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఓ భారతి కి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వసతి గృహానికి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని, డే అండ్ నైట్ వాచ్మెన్ తో పాటు వంట కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. యూనిఫామ్స్, దోమతెరలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పంపిణీ చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులకు అనిల్ కుమార్, బాలాజీ, మండల నాయకులు అఖిల్, చింటూ, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో అధికార దుర్వినియోగఆరోపణ కలకలం రేపాయి

**ప్రజా వాయిస్ , మహబూబాబాద్ జిల్లా (గూడూరు) :** మండలం గుండెంగా గ్రామపంచాయతీలో అధికార దుర్వినియోగం ఆరోపణలు కలకలం రేపాయి. ఇటీవల ఎన్నికైన సర్పంచ్ బోడ రాజీ యొక్క కుమారుడు కిషన్ పంచాయతీ చెక్కులు, ఎజెండాలు, తీర్మానాలపై సంతకాలు చేస్తుండగా గ్రామస్తులు, వార్డు సభ్యులు అడ్డుకుని ప్రశ్నించారు..
అనంతరం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తూ సర్పంచ్పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్కు మాత్రమే ఉన్న అధికారాలను ఆమె కుమారుడు వినియోగించడం పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధమని వారు మండిపడ్డారు. సంతకాలు చేస్తున్న సమయంలోనే కిషన్ను రెడ్ హ్యాండెడ్గా గుర్తించి ప్రశ్నించినట్లు తెలిపారు.
ఈ ఘటనపై గ్రామస్తులు, వార్డు సభ్యులు ఆందోళన నిర్వహించి, గూడూరు మండల పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

### తల్లికి పదవి... కొడుకు పెత్తనం

ఏంటని ప్రశ్నిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీరాజ్ చట్టాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ సంబంధిత సర్పంచ్పై విచారణ జరిపి, అవసరమైతే సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయాలని గ్రామస్తులు, వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల ఫిర్యాదుపై జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.




# ఉపాధ్యాయులు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన పెంచాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్-శ్వేత

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి :** రాబోవు రోజుల్లో సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోకుండా వుండాలంటే సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందని వరంగల్ పోలీస్ కమినషర్ ఎన్.శ్వేత, సూచించారు. సురక్షా కా తిరంగా కార్యక్రమములో భాగంగా సెంట్రల్ పోలీసుల అధ్వర్యంలో బాల సముద్రంలోని కాళోజీ కళా క్షేత్రంలో సైబర్ నేరాలపై ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్యక్రమములో సైబర్ విభాగం అధికారులు ముందుగా సైబర్ నేరగాళ్ళు నేరాలు పాల్పడే తీరుతో ఏవిధంగా అప్రమత్తంగా వుండాలని వివరించడంతో పాటు పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు సంస్కృతి కార్యక్రమాల ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నో సైబర్ నేరగాళ్ళు నేరాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును దొచుకుంటున్నారు. ఇలాంటి సంఘటలు వింటున్న, ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన వున్న కూడా ప్రజలు సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసాలకు గురౌవుతున్నారు. ఇందుకు ప్రధాన కారణంలో ప్రజల్లో వున్న అత్యాశ కారణంతో పాటు, భయం, అత్యవసరం లాంటి కారణాల కారణంగా సైబర్ మోసాల బారీన పడుతున్నామని, సెల్ఫోన్ వినియోగం ద్వారా ప్రశాంత తగ్గిందని. ముఖ్యంగా సెల్ ఫోన్ల వినియోగం సమయంలో అప్రమత్తంగా వుండాలని, గుర్తు తెలియని వ్యక్తుల నుండి






వచ్చే మెసేజ్లు, ఫోటోలపై క్లిక్ చేయడం చాలా ప్రమాదమని, తమ సెల్ఫోన్ ఏ వ్యక్తుల అధీనంలోకి వెళ్తుతుందో తెలియదని. ప్రతి సెల్ఫోన్ వినియోగదారుడు తప్పని సరిగా ప్రవైయిట్ సెట్టింగ్ల్లో మార్పు చేసుకోవడం శ్రేయస్సుకరమని. అలాగే పిల్లలకు ప్రవైయిట్ లైఫ్, పబ్లిక్ లైఫ్ల పట్ల అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ఎంతో మంది తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఫోటోలను సమాచారాన్ని సోషల్ మీడియాల ద్వారా పంచుకోవడంతో ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని. ఆన్లైన్ ద్వారా చేసే కొనుగోలు సమయంలో ప్రతి ఒక్కర అప్రమత్తతో పాటు, అవగాహన కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. అనంతరం ఉపాధ్యాయుల చేత పోలీస్ అధికారులు సైబర్ నేరాలపై పట్ల అప్రమత్తంగా వుంటామంటూ ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ రూపోందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ అవిష్కరించారు.
ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, విద్యాశాఖ సి.యం.ఓ సుమ, హన్మకొండ, సైబర్ క్రైమ్, ఎస్.బి ఎసిపిలు నర్సింహరావు, వెంకటరమణ, జాన్ నర్సింహులు, ఇన్స్పెక్టర్లు రజింత్, శివకుమార్, రవికుమార్,అశోక్, ప్రవీణ్ కుమార్తో పాటు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక మండల & పట్టణ కమిటీ ఎన్నిక...!

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.
- భవన నిర్మాణ కార్మికులకు పక్క గృహాలు కట్టించాలి.
- కార్పొరేట్ స్థాయి వైద్యం పది లక్షల ప్రమాద బీమా వర్తింప చేయాలి.
- మండల అధ్యక్షులు ఎడవల్లి కొమురుమల్లు



**ప్రజా వాయిస్/పాలకుర్తి :** ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలకుర్తి మండల నూతన భవన నిర్మాణ మండల కమిటీ మరియు పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా, ఎడవెల్లి కొమురుమల్లు, ఉపాధ్యక్షులుగా, జలగం అంజయ్య,, ప్రధాన కార్యదర్శిగా, బొంకురి యాకన్నా, కోశాధికారి గాదెపాక యాదగిరి, సహాయ కార్యదర్శి, గాదెపాక మహేందర్,, మరియు పట్టణ, గౌరవ అధ్యక్షులుగా గాదెపాక సెక్రెటరీ యాకయ్య, అధ్యక్షులుగా, సంగి వెంకన్న, ఉపాధ్యక్షులుగా, గాదెపాక కృష్ణ యాకయ్య, ప్రధాన కార్యదర్శి గాదెపాక శ్రీనివాస్, కోశాధికారి గాదెపాక సోమల్లు, సహాయ కార్యదర్శి మెరుగు మల్లేష్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు కమ్యూనిటీ హాల్ తో పాటు భవన నిర్మాణ కార్మికులకు పక్క గృహాలు కార్పొరేట్ స్థాయి వైద్యం 10 లక్షల ప్రమాద బీమా వర్తింపచేయాలన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో, గుండె సోమయ్య, ఎడవెల్లి రాజు,జి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ భరోసా

- కొండాపురంలో మృతుడు నారబోయిన రాములు కుటుంబానికి 50 కిలోల బియ్యం, రెండు నూనె క్యాన్లు అందజేత

**ప్రజా వాయిస్/రాయపర్తి :** సేవే పరమో ధర్మం' అనే లక్ష్యంతో ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామానికి చెందిన నారబోయిన రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి తమవంతు సహాయాన్ని అందించారు.
ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, రెండు నూనె క్యాన్ల ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచి కుటుంబానికి కొంతమేర భరోసా కల్పించడమే తమ సేవా కార్యక్రమాల ఉద్దేశమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.
పేద, నిరుపేద, బాధిత కుటుంబాలకు ఆపన్నహస్తం అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి సంకినేని ఎల్ల స్వామి స్థానిక నాయకులు మాజీ గ్రామ సర్పంచి తేరాల యాకయ్య కేతం ఎల్లయ్య కొండా యాకయ్య బలగం రవి నూనె సుమన్ తదితరులు పాల్గొన్నారు ఎస్ ఆర్ ఆర్ సేవలు ముందుకు సాగడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ టీం మరియు కార్యకర్తలు సభ్యులుపాల్గొని బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## దురాశే సైబర్ నేరగాళ్లకు ఆయుధం.. అప్రమత్తతే రక్షణ

- వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు
- కలెక్టరేట్ సిబ్బందికి సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమంలో
- ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి డీసీపీ ధార కవిత

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి :** దురాశ, అవగాహన లేమిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని, అప్రమత్తతతో వ్యవహరిస్తేనే ఇటువంటి నేరాలను నివారించవచ్చని హనుమకొండ డీసీపీ ధార కవిత అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి, డీసీపీ ధార కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాల వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రయోజనాలు, తక్కువ ధరలకు వస్తువుల విక్రయం, ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడులపై అధిక లాభాలు వంటి ఆశాజనకమైన ఆఫర్లతో ప్రజలను వలలో వేసుకుంటున్నారని చెప్పారు. అనంతరం ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం, డెబిట్, క్రెడిట్ కార్డు సమాచారం, వ్యక్తిగత వివరాలను ఫోన్ కాల్స్, మెసేజ్లు లేదా లింకుల ద్వారా సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు.
యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టరాదని, అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత లేదా బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయనే ఆశ చూపి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా సైబర్ నేరాల నివారణకు అప్రమత్తంగా ఉంటూ, ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిఎం హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు పింగిలి ప్రశాంత్ రెడ్డి, నరసింహారావు, డీఆర్డీఓ మేన శ్రీనుతో పాటు జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి





**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్ :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కాగజ్నగర్ హెచ్ఆర్డీ భవనంలో నిర్వహించిన "సైబర్ జాగ్రత్త దివాస్ సురక్షకా తిరంగా" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నితికా పంత్ సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.
**ఎస్పీ మాట్లాడుతూ..** తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మించి సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని హెచ్చరించారు. అపరిచితులు పంపే ఎ పి కె ఫైళ్లు, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పొద్దని సూచించారు. బలమైన పాస్వర్డ్లు ఉపయోగించాలని, సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. అనంతరం సైబర్ భద్రతపై పోస్టర్లను విడుదల చేసి, సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎస్పీ వాహిదుద్దీన్, సీఐలు ప్రేమ్కుమార్, కుమారస్వామి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రవీందర్తో పాటు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.




## ఇరిగేషన్ శాఖ పై సర్పంచ్ లు అసహనం.. విద్యుత్, వైద్య శాఖలు అస్తవ్యస్తం..

**సర్వ సభ సమావేశంలో ఆయా గ్రామ సర్పంచ్ ల మండిపాటు..**



**ప్రజా వాయిస్ టేక్మాల్:** మెదక్ జిల్లా టేక్మాల్ మండల సమస్యలపై సర్వసభ్య సమావేశంలో రస బసగా సాగిందని పలువురు ఆరోపించారు..బుధవారం టేక్మాల్ మండల పరిషత్ సమావేశం ఎంపీడీవో సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య హాజరయ్యారు. మండలంలో ఇరిగేషన్ శాఖ పనితీరు అస్తవ్యస్తంగా ఉందంటూ మండల ఏఈ లోహిత్ పై కుసంగి, ఎలకుర్తి, బొడ్మ ట్ పల్లి, హసన్ మహమ్మద్ పల్లి, పాల్వంచ, గ్రామాల సర్పంచ్లు మండిపడ్డారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం తో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పనితీరు అస్తవ్యస్తంగా ఉందని బోడగట్టు సర్పంచ్ భూం రెడ్డి మాట్లాడుతూ మంత్రి దామోదర్ పీఏ చేసిన మీరు పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యం గా హరిస్తున్నారని సభ్యులు ఆగ్రహం వక్తం చేశారు. మండల పరిధిలోని తంప్లూర్ గ్రామానికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉందని గ్రామ సర్పంచ్ నాగలక్ష్మి సభ దృష్టికి తెచ్చారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ఇబ్బందులను తొలగించాలని ఆమె కోరారు. కుసంగి గ్రామంలో అంగన్వాడీ పాఠశాల తీయడం లేదని నిర్మాకులపై చర్య తీసుకోవాలని గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ సూపర్వైజర్ నిహారిక కు సూచించారు. గ్రామంలో తడి పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియపై సర్పంచ్లు ప్రత్యేక దిష్టి సాధించాలని డిపిఓ సర్పంచులకు సూచించారు. టెక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారులు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని సర్పంచ్ గౌడ్ వైద్యాధికారని నిలదీశారు. పాము కాటుకు అందుబాటులో ఉందా అని బోడి మెట్పల్లి సర్పంచ్ అవినాష్ అడగడంతో వైద్యాధికారి శ్వేత మాట్లాడుతూ పాము కాటు వ్యాక్సిన్ అందుబాటులో ఉందని కరిచిన వెంటనే గంటలో ఆసుపత్రికి చేర్చాలని ఆమె సూచించారు.